నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 290 | శుక్రవారం 30 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి:

పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

ఎన్డీఏ రెబల్ అభ్యర్థులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశం

అభ్యర్థులను కాకుండా ఎన్డీఏను చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి

2లో

పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..

తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

- కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్
- అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ
- కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

2లో

పుల్లారెడ్డి స్వీట్స్ లైసెన్స్ సస్పెండ్..

- 3,133 కిలోల సరుకు స్వాధీనం..
- 16 సంస్థల్లో తనిఖీలు.. ఐదు సంస్థల మూసివేత..

2లో

సారీ..కేటీఆర్

- నేను అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ
- గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన
- రేవంత్ రెడ్డి క్యాబినెట్ నుంచి తొలగించిన తర్వాత ఈ పరిణామం
- కొండా దంపతులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలకు బలం

2లో

తుపాను బాధితులకు అండగా నిలవండి:

పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది:

నగరి చైర్మన్ పీఠాన్ని కుట్రతో ఏకగ్రీవం చేసుకున్నారన్న రోజా

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై చర్యలు తప్పవు

- బిల్లుల కోసం చావడానికి కూడా సిద్ధమేనన్న అనిరుధ్ రెడ్డి
- అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్న మహేశ్ గౌడ్
- నిధుల కొరత రాష్ట్రవ్యాప్తంగా ఉందన్న పీసీసీ చీఫ్

2లో

హైదరాబాద్‌లో రేషన్ బియ్యం స్కాం..

పాలిష్ చేసి బ్రాండెడ్ పేర్లతో విక్రయాలు

బియ్యాన్ని రూ.80 నుంచి రూ.100 అమ్ముతున్నట్లు సమాచారం

భాగ్యనగరంలో భారీ రేషన్ బియ్యం స్కాం వెలుగులోకి వచ్చింది. రేషన్ బియ్యానికి పాలిష్ చేసి బయట మార్కెట్లో అమ్మేస్తున్న మాఫియా గుట్టు బయటపడింది.

2లో

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

- రామ్‌లీలా మైదానంలో భారీ కార్యక్రమం
- నిరసన వాయిదా ఉండదన్న మల్లికార్జున ఖర్గే
- ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ
- పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు
- ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యమన్న రాహుల్ గాంధీ

2లో

బీజేపీ మహా పాదయాత్ర ట్యాంక్‌బండ్‌పై కాదా?

నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ మహా పాదయాత్ర

అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు

ట్యాంక్‌బండ్ మార్గంపై పునరాలోచన

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిశీలన

పాదయాత్రతో పాటు భారీ సభకు యోచన

2లో

హైదరాబాద్‌లో నవంబర్ 2న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రకు సంబంధించి పార్టీ కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. తొలుత ట్యాంక్‌బండ్ నుంచి పాదయాత్ర చేపట్టాలని భావించినప్పటికీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతుండటంతో రూట్‌ను మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. భద్రతా ఏర్పాట్లు, పరిపాలనాపరమైన అంశాలతో పాటు భారీగా కార్యకర్తలు

ప్రతి పెట్టుబడికి భరోసా..

ఇన్వెస్టర్లకు ఒక పిలుపు!

తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి..

పెట్టుబడిదారులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు!

రాష్ట్రంలో పెట్టే ప్రతి పెట్టుబడికీ నాది భరోసా..

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం..

ఢిల్లీలో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' కర్టెన్ రైజర్..

పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

2లో

మునిసిపల్ ఉద్యోగం.. ఎన్నికల్లో ప్రచారం

హెల్ప్‌డెస్క్ విధులకు డుమ్మా..

కుటుంబ సభ్యుల గెలుపు కోసం ప్రచార హడావుడి

11వ డివిజన్‌లో అన్నయ్య.. 12వ డివిజన్‌లో భార్యకు కూటమి టికెట్లు

సర్వీసు నిబంధనలు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై ఆరోపణలు

2లో

ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత.. ఎన్నికల సమయంలో విధులకు కట్టుబడి ఉండాల్సిన నిబద్ధత.. ఇవన్నీ గాలికొదిలేసి రాజకీయ ప్రచారంలో మునిగితేలుతున్నారనే ఆరోపణలు గుంటూరు నగరపాలక సంస్థలో ఓ ఉద్యోగి పై వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు జీఎంసీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, మరోవైపు కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు కోసం ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారనే విమర్శలు అధికార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. 11వ డివిజన్‌లో అన్నయ్య, 12వ డివిజన్‌లో భార్య కూటమి అభ్యర్థులుగా బరిలో ఉండటంతో సదరు ఉద్యోగి ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఆసక్తికరంగా మారాయి.

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు.

వాయిదా వేయాలని వ్యాపార సంఘాల విజ్ఞప్తి

పండుగల సీజన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్ గాంధీని కోరాయి. పెద్ద ఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే: రాహుల్ గాంధీ

మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా నిరసనలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మార్చ్ ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఓట్ల చోరీని అడ్డుకోవడం, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసమని అన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా విద్యార్థి సంఘాలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛలు, వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కులు ముప్పును ఎదుర్కొంటున్నాయని ఆయన ఆరోపించారు. నవంబర్ 1న దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఢిల్లీకి తరలివచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అంతకుముందు రోజు, అంటే అక్టోబర్ 30న, 'మాక్ పార్లమెంట్' నిర్వహించనున్నట్లు ఖర్గే వెల్లడించారు.

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై చర్యలు తప్పవు

సొంత పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీకి అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనిరుధ్ రెడ్డికి త్వరలోనే నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని సూచించారు. "జడ్చర్లలో నేను చస్తేనే బిల్లులు వస్తాయంటే... నియోజకవర్గ అభివృద్ధి కోసం చనిపోవడానికైనా సిద్ధం" అని అనిరుధ్ రెడ్డి ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సొంత ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్న ఈ వ్యాఖ్యలను పార్టీ అధిష్ఠానం సీరియస్ గా తీసుకుంది. ఈ వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ స్పందిస్తూ... నిధుల కొరత ఒక్క జడ్చర్లలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉందని, ఇలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఈ అంశాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని తెలిపారు. నవంబర్ 1న ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ ర్యాలీకి కార్యకర్తలను తరలించేందుకు ప్రత్యేక రైళ్ల కోసం దరఖాస్తు చేస్తే, దక్షిణ మధ్య రైల్వే సాకులు చెప్పి తిరస్కరిస్తోందని మహేశ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పేరు చెబితేనే బీజేపీ వణికిపోతోందని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ నుంచి కార్యకర్తలను ఢిల్లీకి తీసుకెళ్లి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

చంద్రబాబు విజ్ఞప్తికి వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

అర్నబ్ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. తుపాను ధాటికి దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు సహకారం అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి పట్ల రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే స్పందించింది. ఈ మేరకు ఏపీకి ప్రత్యేక బృందాలను పంపింది.అర్నబ్ తుపాను ప్రభావంతో అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం సహా పలు ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, సుమారు 16,000లకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో వందలాది గ్రామాల్లో అంధకారం నెలకొంది. ఈ నేపథ్యంలో, విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఫోన్‌లో మాట్లాడి సహాయం కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తిపై భట్టి విక్రమార్క వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను ఏపీకి పంపేందుకు ఏర్పాట్లు

సారీ..కేటీఆర్

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ నుంచి కొండా సురేఖను తొలగించిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం. సరైన వివరణ ఇవ్వకుండా తనను మంత్రి పదవి నుంచి తొలగించడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ మహిళను కావడం వల్లే తనను తప్పించారా అని కూడా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ, ఆమె భర్త మురళి కాంగ్రెస్‌ను వీడి తిరిగి సొంత గూటికి (బీఆర్ఎస్) చేరవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్‌తో ఉన్న పాత విభేదాలను పరిష్కరించుకుని, పార్టీలో చేరేందుకు మార్గం సుగమం చేసుకోవడంలో భాగంగానే ఈ క్షమాపణ చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై బీఆర్ఎస్ నాయకత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

మునిసిపల్ ఉద్యోగం.. ఎన్నికల్లో ప్రచారం

ఒకే కుటుంబానికి రెండు డివిజన్లు..

గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో సదరు ఉద్యోగి కుటుంబానికి చెందిన ఇద్దరు కూటమి తరఫున పోటీ చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. 11వ డివిజన్‌లో ఆయన అన్నయ్య, 12వ డివిజన్‌లో ఆయన భార్య ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో ఈ రెండు డివిజన్లలో కుటుంబ సభ్యుల విజయమే లక్ష్యంగా ఉద్యోగి తెరవెనుక రాజకీయ వ్యవహారాలు చక్కబెడుతున్నారనే ప్రచారం సాగుతోంది. అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపుల్లోనూ ఆయన ప్రభావం చూపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వార్డుల రిజర్వేషన్ల వ్యవహారంలోనూ తనదైన ముద్ర వేశారనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి రాజకీయ వ్యవహారాల్లో ఇంత చురుగ్గా వ్యవహరించడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

హెల్ప్‌డెస్క్ విధులా.. ఎన్నికల ప్రచారమా?

ఎన్నికల నిర్వహణలో ప్రజలకు, రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారం అందించేందుకు జీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల ప్రాధికార సంస్థ అధికారి కె. మయూర్ అశోక్ ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రెండు షిఫ్టుల్లో ఉద్యోగులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ హెల్ప్‌డెస్క్‌లో సదరు ఉద్యోగికి కూడా విధులు కేటాయించారు. అయితే ప్రజలకు సేవలందించాల్సిన హెల్ప్‌డెస్క్ విధులను పక్కనపెట్టి ఎన్నికల ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పగటిపూట డివిజన్లలో ప్రచారం నిర్వహిస్తూ, రాత్రి వేళల్లో దేవాలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద జరిగే సమావేశాల్లోనూ పాల్గొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించాల్సి ఉండగా, మరోవైపు తన కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొనడం ఇప్పుడు చర్చకు దారితీసింది.

ప్రార్థనా స్థలాల్లోనూ ప్రచారమా?

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రార్థనా స్థలాలను కూడా వేదికలుగా చేసుకుంటున్నారనే ఆరోపణలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లో ఉన్న సమయంలో మతపరమైన ప్రార్థనా స్థలాలను రాజకీయ ప్రచారానికి వినియోగించడంపై ఎన్నికల నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అలాంటిది కార్పొరేషన్ ఉద్యోగి అయి ఉండి ఈ తరహా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారనే ఆరోపణలు రావడం అధికార యంత్రాంగానికి ఇబ్బందికరంగా మారింది. ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ మార్గాల్లో ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఆధారాలతో విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

నియామకం నుంచి వివాదాలేనా?

సదరు ఉద్యోగి తండ్రి మరణానంతరం కారుణ్య నియామకం కింద గుంటూరు నగరపాలక సంస్థలో ఉద్యోగం పొందినట్లు సమాచారం. అప్పట్లో ఆయన తండ్రి మరణం, తదనంతర కారుణ్య నియామక ప్రక్రియపై కూడా పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమైనట్లు కార్పొరేషన్ వర్గాల్లో చర్చ ఉంది. తాజాగా ఎన్నికల సమయంలో రాజకీయ ప్రచారంలో పాల్గొంటున్నారనే ఆరోపణలు తెరపైకి రావడంతో మరోసారి ఆయన వ్యవహారశైలి చర్చనీయాంశంగా మారింది.

ఉన్నతాధికారులు స్పందించేనా?

ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఉద్యోగులందరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.

ఈ తరుణంలో ఎన్నికల విధులకు నియమితుడైన ఉద్యోగిపైనే రాజకీయ ప్రచార ఆరోపణలు రావడం గమనార్హం. హెల్ప్‌డెస్క్ విధులకు ఆయన హాజరు, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారనే ఆరోపణలు, ప్రార్థనా స్థలాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై జీఎంసీ ఉన్నతాధికారులు విచారణ చేపడతారా? సర్వీసు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు రెండు డివిజన్లలో పోటీ చేస్తుండగా, వారి కోసం ఉద్యోగి ప్రచారంలో పాల్గొంటున్నారనే ఆరోపణలపై ఎన్నికల యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

పుల్లారెడ్డి స్వీట్స్ లైసెన్స్ సస్పెండ్..

దీపావళి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలో ఆహార భద్రతా అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) అధికారులు పోలీసులతో కలిసి బుధవారం, అక్టోబర్ 28న క్యూఆర్ఈ ప్రాంతంలో స్వీట్ల తయారీ, విక్రయ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మొత్తం 16 సంస్థల్లో తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద కల్తీపై పరీక్షల కోసం 22 ఆహార నమూనాలను సేకరించారు. నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో 3,546.5 కిలోల ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. వీటి విలువ రూ.16.86 లక్షలుగా అధికారులు వెల్లడించారు.

పుల్లారెడ్డి స్వీట్స్ వద్ద 3,133 కిలోల సరుకు సనత్‌నగర్‌లోని జి.పుల్లారెడ్డి స్వీట్స్ కేంద్రంలో తనిఖీల సందర్భంగా పలు ఆహార భద్రతా లోపాలను గుర్తించినట్లు టీజీ సేఫ్ తెలిపింది. నిల్వ ప్రాంతంలో ఎలుకల విసర్జితాలు, కుళ్లిన కూరగాయలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, లేబుళ్లలో తప్పులు, సరైన నిల్వ విధానాలు పాటించకపోవడం వంటి ఉల్లంఘనలు ఉన్నట్లు పేర్కొంది. తయారీ, పాత్రలు శుభ్రం చేసే ప్రాంతాల్లోనూ అపరిశుభ్రతను గుర్తించినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఆ కేంద్రానికి సంబంధించిన ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) లైసెన్సును తాత్కాలికంగా నిలిపివేసి, వ్యాపార కార్యకలాపాలను వెంటనే ఆపాలని ఆదేశించింది. అక్కడి నుంచి 3,133 కిలోల ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. వాటి విలువ రూ.15,03,582గా పేర్కొంది.

మరో నాలుగు సంస్థల లైసెన్సుల సస్పెన్షన్ పుల్లారెడ్డి స్వీట్స్‌తో పాటు మరో నాలుగు సంస్థల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను కూడా అధికారులు నిలిపివేసి, కార్యకలాపాలు ఆపాలని ఆదేశించారు. చార్మినార్‌లోని ఆగ్రా మిఠాయి ఘర్ రెస్టారెంట్, వనస్థలిపురంలోని స్వీటోన్ రుచులు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫలక్‌నుమాలోని బాలాజీ శ్రీ కిషన్ మిఠాయి భండార్, కట్టేదాన్‌లోని హిరాణీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (మినర్వా స్వీట్స్) ఈ జాబితాలో ఉన్నాయి.స్వీటోన్ రుచులు కేంద్రంలో నిల్వ ప్రాంతంలో ఎలుకల విసర్జితాలు, తప్పుగా లేబుల్ చేసిన ఆహార పదార్థాలు, దెబ్బతిన్న నేల, నీరు నిలిచిపోయిన ప్రాంతాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మినర్వా స్వీట్స్‌లోనూ నిల్వ ప్రాంతంలో ఎలుకల విసర్జితాలు, జిడ్డుగా ఉన్న గోడలు, తడి నేల, అపరిశుభ్రమైన వంట పరికరాలు, తుప్పుపట్టిన సామగ్రి ఉన్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. మిగిలిన రెండు కేంద్రాల్లోనూ లైసెన్సులు, పరిశుభ్రత, పురుగుల నియంత్రణకు సంబంధించిన లోపాలు గుర్తించినట్లు టీజీ సేఫ్ పేర్కొంది.

లైసెన్సులు లేకుండా ఐదు సంస్థల నిర్వహణ చెల్లుబాటయ్యే ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు లేకుండా, అపరిశుభ్ర పరిస్థితుల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించడంతో ఐదు సంస్థలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. చంపాపేటలోని బాలాజీ స్వీట్స్, సికింద్రాబాద్‌లోని మమత స్వీట్ హౌస్, కట్టేదాన్‌లోని ఎస్కే ఫుడ్స్, ఎంజే మార్కెట్‌లోని హమీదీ కన్ఫెక్షనరీస్, చూడీ బజార్‌లోని అన్నపూర్ణ క్యాటరర్స్ ఈ జాబితాలో ఉన్నాయి.బాలాజీ స్వీట్స్‌లో బొద్దింకలు, అపరిశుభ్రమైన పాత్రలు, సరైన నిల్వ విధానాలు పాటించకపోవడం, స్వీట్లను కప్పేందుకు వార్తాపత్రికలు ఉపయోగించడం వంటి లోపాలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. మమత స్వీట్ హౌస్ లైసెన్సు గడువు ముగిసినప్పటికీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు, అక్కడ ఈగలు, జిడ్డుగా ఉన్న పరికరాలు, గడువు ముగిసిన లేదా పాడైన ఆహార పదార్థాలు ఉన్నట్లు పేర్కొన్నారు.కట్టేదాన్‌లోని ఎస్కే ఫుడ్స్‌లో అపరిశుభ్రమైన ప్రాంగణం, ఈగలు, తుప్పుపట్టిన పరికరాలతో పాటు రికార్డుల నిర్వహణలో లోపాలను గుర్తించారు. ప్యాకేజీ స్వీట్లపై తయారీ తేదీగా అక్టోబర్ 31, 2026 ముద్రించి ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించినట్లు సమాచారం. హమీదీ కన్ఫెక్షనరీస్‌లో బాదంపప్పుల నిల్వ ప్రాంతంలో పురుగులు, బొద్దింకలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు ఉన్నట్లు వెల్లడైంది. అన్నపూర్ణ క్యాటరర్స్‌లో ఈగలు, వేరుశెనగలు, ఆవాల్లో పురుగులు, కుళ్లిన టమాటాలు, ఎలుకల విసర్జితాలు, గడువు ముగిసిన పదార్థాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

కరాచీ బేకరీకి షోకాజ్ నోటీసు తనిఖీలు జరిగిన 16 సంస్థల్లో కరాచీ బేకరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (తిమ్మాపూర్), భారత్ బక్లావా (సనత్‌నగర్) కూడా ఉన్నాయి. ఈ రెండు సంస్థలతో పాటు మూసివేతకు ఆదేశించిన ఐదు సంస్థలకు కలిపి మొత్తం ఏడు సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు టీజీ సేఫ్ వెల్లడించింది. నిబంధనల ఉల్లంఘనలపై వివరణ కోరడంతో పాటు, తదుపరి చర్యల్లో భాగంగా జరిమానాలు విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. హిమాయత్‌నగర్‌లోని శ్రీ శగుణ్ మిఠాయి వాటికలో గుర్తించిన లోపాలపై మెరుగుదల నోటీసు జారీ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సంబంధిత సంస్థలను మరోసారి తనిఖీ చేసి, ఆహార భద్రతా నిబంధనలు పాటిస్తున్నాయా లేదా పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకున్నామని టీజీ సేఫ్ స్పష్టం చేసింది.

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది:

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వారు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రంగా విమర్శించారు. నగరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బైక్ ర్యాలీ, ఓపెన్ టాప్ వాహన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ అధికార కూటమిపై విరుచుకుపడ్డారు."నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే పోటీ చేసి గెలవాలి కానీ, వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారు. నగరి మున్సిపల్ ఛైర్మన్ పదవిని కుట్రపూరితంగా ఏకగ్రీవం చేసుకున్నారు" అని రోజా ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ టీడీపీకి తొత్తుగా వ్యవహరిస్తూ, సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతో

ఈ ఏకగ్రీవానికి సహకరించారని ఆమె ఆరోపించారు. స్క్రూటినీలో ఆమోదం పొందిన తమ అభ్యర్థి నామినేషన్‌ను తర్వాత ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించారు. ఈ ఏకగ్రీవాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశామని, తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని రోజా స్పష్టం చేశారు.

గత రెండున్నరేళ్లుగా నగరిలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో సైకిల్‌ను తుక్కు తుక్కుగా ఓడించి, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి

లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు.

మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలను కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు.

ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

తుపాను బాధితులకు అండగా నిలవండి:

అర్నబ్ తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సహాయక చర్యలు విఫలమయ్యాయని విమర్శించారు. అధికార పార్టీ నేతలు 'బియ్యం మాఫియా'ను ప్రోత్సహిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... 'గ్రామ, వార్డు సచివాలయాల నిర్వీర్యం, వాలంటీర్ల వ్యవస్థ రద్దు ప్రభావం తుపాను సహాయక చర్యలపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం విపత్తులను ఆదాయ వనరుగా మార్చుకోవాలనుకుంటోంది' అని విమర్శించారు. సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వంలోని కీలక నేతలే బియ్యం ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించారు. 'మంత్రి పయ్యావుల వియ్యంకుడు సహా టీడీపీ నేతలు బియ్యాన్ని మార్కెట్లోకి రానీయకుండా బ్లాక్ చేసి, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లోనూ బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారు' అని జగన్ వ్యాఖ్యానించారు.తుపాను కారణంగా వరి, ఆక్వా, పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ క్లిష్ట సమయంలో బాధితులకు తోడుగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు అండగా ఉంటూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని జగన్ స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో భారీ రేషన్ బియ్యం స్కాం..

హైదరా బాద్ లో పలు రైస్ డిపోలపై సివిల్ సప్లైస్ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో పాలిష్ చేసినబియ్యానికికార్పొరేట్ బ్రాండింగ్ ఇస్తూ అధిక ధరలకు బియ్యాన్ని అమ్ముతున్న ముఠాను గుర్తించారు. బహిరంగమార్కెట్‌లోరేషన్ బియ్యాన్ని రూ.80నుంచిరూ.100 అమ్ముతున్నట్లు తెలుస్తోంది.

ప్రతి పెట్టుబడికి భరోసా..

తెలంగాణను అంతర్జాతీయ పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. "తెలంగాణ రైజింగ్"లో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడికి, వ్యాపార పురోగతికి తమ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' సన్నాహక (కర్టెన్ రైజర్) కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఢిల్లీలో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరవగా, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సీనియర్ అధికారులు మరియు దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనికత కేంద్ర ప్రభుత్వ 'వికసిత్ భారత్-2047' లక్ష్యానికి అనుగుణంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే క్రమంలో దేశ జీడిపి (+ఖా)లో తెలంగాణ వాటాను 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే తమ లక్ష్యమన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని సీఎం ప్రకటించారు. **మీ పెట్టుబడులు, లాభాలను రెట్టింపు చేసుకోండి..** సుదీర్ఘ ప్రసంగాలు చేయడానికి కాకుండా పారిశ్రామికవేత్తల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించడానికే తాను ఇక్కడికి వచ్చానని సీఎం అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడి మొత్తాన్ని, వ్యాపార వృద్ధిని, లాభాల అంచనాలను రెట్టింపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన విధానపరమైన మార్పులు, మౌలిక సదుపాయాల కల్పన మరియు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసే బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ పోటీ ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాలతో కాదని.. న్యూయార్క్, లండన్, టోక్యో, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతోనేనని స్పష్టం చేశారు.

చారిత్రక నేపథ్యం రాజీవ్, పీవీ సంస్కరణల స్మరణ.. గ్లోబలైజేషన్ అనే పదం రాకముందే చార్మినార్ కేంద్రంగా ప్రపంచ వ్యాపారాలు నడిచిన చరిత్ర హైదరాబాద్ సొంతమని సీఎం గుర్తుచేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివిన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదేళ్ల, వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ అజయ్ బంగా, అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ వంటి ప్రముఖులు ప్రపంచస్థాయిలో భారత్ కీర్తిని చాటారని పేర్కొన్నారు. టెలికాం, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ..

బీజేపీ మహా పాదయాత్ర ట్యాంక్‌బండ్‌పై కాదా?

తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అమిత్ షా పాల్గొనే ఈ కార్యక్రమానికి భారీగా జనసమీకరణ చేయాలని బీజేపీ భావిస్తోంది. పాదయాత్రతో పాటు చివర్లో భారీ బహిరంగ సభ నిర్వహించే ఆలోచనలోనూ ఉంది. ఈ నేపథ్యంలో సభకు అనువైన ప్రాంతంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను పార్టీ ముఖ్య నేతలు పరిశీలించినట్లు సమాచారం. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడమే లక్ష్యంగా బీజేపీ ఈ మహా పాదయాత్రను నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, విపక్షాల ఆరోపణలకు సమాధానం చెప్పాలని పార్టీ భావిస్తోంది. నవంబర్ 2న జరగనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వం వహించనున్నారు. అమిత్ షా రాకతో కార్యక్రమాన్ని మరింత భారీ స్థాయిలో నిర్వహించేందుకు పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే పాదయాత్ర ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది? ఏ మార్గంలో సాగుతుంది? బహిరంగ సభ ఎక్కడ జరుగుతుంది? అనే అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

ఒక్క అవకాశం కల్పించండి...
మున్సిపాలిటీ అభివృద్ధి మా బాధ్యత

-మున్సిపల్ చైర్ పర్సన్ స్వతంత్ర అభ్యర్థి పట్నంశెట్టి రాధ, కౌన్సిలర్ అభ్యర్థి సూర్య మధు

-రైతునగరం వార్డులో సుడిగాలి పర్యటన

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 29 (నంది పత్రిక) మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి మా బాధ్యతని మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి పట్నంశెట్టి రాధ, 28వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి మధు అన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిందని, సామాన్య కుటుంబం నుంచి ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో అభివృద్దే ప్రధాన అజెండా అన్నారు. నంద్యాల ప్రజలు ఓటుతో దీవిస్తే పారదర్శకమైన సుపరిపాలన అందిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా ప్రజా క్షేత్రంలోకి వచ్చిన మాకు పర్యటనలో ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో విస్తృతంగా పర్యటించారు. రైతునగరం వార్డులోని శిల్పానగర్ ఒకటి, రెండు, రెడ్డి కాలనీ, వసంత్ నగర్ పర్యటించారు. ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మాట్లాడుతూ ప్రధానంగా శిల్పానగర్ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మున్సిపాలిటీలో కలిసి సేవలను పొందలేకపోతున్నా మన్నారు. ప్రధానంగా ప్రతి రోజు ఇంటి నుంచి వచ్చే తడి, పొడి చెత్తలను వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుధ్యానికి పెద్ద పీఠ వేస్తామన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తాగునీ టి కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహి స్తామన్నారు. ప్రధానంగా వరదకాల్వలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూడికలు తీయిస్తామ న్నారు. ప్రభుత్వం సహకారంతో ప్రజాప్రతినిధులతో కలిసి నంద్యాల మున్సిపాలిటీలో సుపరిపాలన అందించాలని భావిస్తున్నా మన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో చైర్ పర్సన్ అభ్యర్థి పట్నంశెట్టి రాధకు కుండ గుర్తుకు, 28వ వార్డు రైతునగరం అభ్యర్థి పిఎం. లక్ష్మినరసింహంకు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వీరి వెంట సంజీవ పవన కుమార్, సుజిత, శోభా, సుబ్బయ్య, దామరాకుల చైతన్య కమార్, మాదం సుమన్ బాబు, కొప్పుల శ్రీనివాసులు, చెరుకు కోటేశ్వరరావు, సురేష్, మద్దిలేటి, శ్రీనివాసులు, మనోహర్, తదితరులు ఉన్నారు

15 ఏళ్ల కార్యకర్తకు అన్యాయం..
అనామకుడికి బీ-ఫారం!

బీజేపీలో నమ్మకమైన కార్యకర్తలకు విలువ లేదా?

పార్టీ కోసం జెండా మోసిన నూలు

నాగేశ్వరరావు తీవ్ర ఆవేదన

తప్పుడు ప్రచారాలపై బహిరంగ సవాల్..

అధిష్టానం న్యాయం చేయాలని విజ్ఞప్తి

వెలుగోడు (నంది పత్రిక) – అక్టోబర్ 29: భారతీయ జనతా పార్టీ అంటే కార్యకర్తల పార్టీ అని, నిబద్ధత కలిగిన వారికి గుర్తింపు ఉంటుందని నమ్మి గత 15 ఏళ్లుగా పార్టీ జెండా మోసిన తనకు తీవ్ర అన్యాయం జరిగిందని బీజేపీ పూర్వ బీజేవైఎం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, బీసీ–సి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నూలు నాగేశ్వరరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలోని కొందరు జిల్లా స్థాయి నాయకులు తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సుదీర్ఘ రాజకీయ ప్రయాణం – ప్రజా ఉద్యమాలు:

తన రాజకీయ ప్రయాణం డబ్బుతో కాకుండా జెండా మోయడంతోనే మొదలైందని నాగేశ్వరరావు తెలిపారు. 2010లో ఏబీవీపీ సాధారణ కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి 2011లో జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ గా, 2013లో వెలుగోడు మండల కన్వీనర్ గా, 2014లో ఆత్మకూరు డివిజన్ కన్వీనర్ గా, 2015 & 2018లలో రెండుసార్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా 2016లో ఎస్ ఎఫ్ డి నంద్యాల జిల్లా కన్వీనర్ గా, 2019–2021 వరకు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, 2021 నుండి 2025 వరకు వరుసగా రెండు పర్యాయాలు బీజేవైఎం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించానని గుర్తుచేశారు.

2020లోనే పార్టీ పునాదుల బలోపేతం:

2020 స్థానిక సంస్థల ఎన్నికల్లో వెలుగోడు ఎంపీటీసీ–2 నుండి పోటీ చేయగా, బలమైన వైఎస్సార్సీపీ, ఎస్ డి పి ఐ వంటి పార్టీల పోటీ మధ్య బీజేపీ గుర్తుపై తనకు 584 ఓట్లు వచ్చాయని, కేవలం 99 ఓట్ల స్వల్ప తేడాతోనే ఓడిపోయానని చెప్పారు. ఆ రోజు వచ్చిన ఓట్లే ఈ ప్రాంతంలో బీజేపీ బలోపేతానికి పునాదిగా మారాయని, నాటి నుండి నేటి వరకు తన టీమ్ తో కలిసి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించానని తెలిపారు.

2026 ఎన్నికల్లో అన్యాయం అనామకుడికి టికెట్:

ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో తన నివాస ప్రాంతమైన 5వ ఎంపీటీసీ పరిధిలోని శ్రేయోభిలాషులు, బీసీ సామాజిక వర్గీయులు, మండల బీజేపీ, ఏబీవీపీ కార్యకర్తల మద్దతుతో నామినేషన్ వేశానని వెల్లడించారు. అయితే, ఏనాడూ వెలుగోడు మండలంలో బీజేపీ జెండా పట్టని, పార్టీ ఏ కార్యక్రమంలోనూ పాల్గొనని ఒక అనామకుడికి జిల్లా స్థాయి నాయకులు బీ–ఫారం కేటాయించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. 15 ఏళ్లుగా రక్తం ధారపోసిన కార్యకర్తను పక్కనపెట్టి నిన్న మొన్న వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం తీవ్రంగా కలచివేసిందన్నారు.తప్పుడు ప్రచారాలపై బహిరంగ సవాల్: నేను డబ్బులు తీసుకుని వెనక్కి తగ్గానంటూ కొందరు వ్యక్తులు నాపై, 15 ఏళ్ల నిజాయితీపై బురదజల్లాలని కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఎన్నడూ ఎటువంటి ప్రలోభాలకు, డబ్బులకు లొంగలేదు.. లొంగను. ప్రజా సమస్యలపై ఉద్యమం చేయడం తప్ప చిల్లర రాజకీయాలు చేయడం నా నైజం కాదు. వెలుగోడు మండలంలో ఎక్కడ విచారించుకున్నా నాకేమీ అభ్యంతరం లేదు. నాపై మోపిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే నిరూపించాలి, లేకపోతే శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటాను" అని బహిరంగ సవాల్ విసిరారు.

రాష్ట్ర, జిల్లా అధిష్టానానికి విన్నపం:

బీజేపీ అంటే కార్యకర్తల పార్టీ అని, బీసీలకు న్యాయం చేసే పార్టీ అని నమ్మానని, కానీ ఈ రోజు జరిగిన ఘటన నిజాయితీగల కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఇప్పటికైనా పార్టీ రాష్ట్ర, జిల్లా అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని, దీనిపై సమగ్ర విచారణ జరిపి 15 ఏళ్లుగా కష్టపడిన తనకు న్యాయం చేయాలని, అనామకుడికి బీ–ఫారం ఇవ్వడం వెనుక ఉన్న అసలు కారణాలను బయటపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇట్లు,

నూలు నాగేశ్వరరావు

వెలుగోడు పట్టణం, నంద్యాల జిల్లా

(ఎక్స్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి)

రాష్ట్రస్థాయి కురాష్ పోటీలకు చాగలమర్రి విద్యార్థిని దివ్యశ్రీ ఎంపిక....

చాగలమర్రి. అక్టోబర్ 29 . (నంది పత్రిక): నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.దివ్యశ్రీ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి కురాష్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి తెలిపారు. విద్యార్థిని దివ్యశ్రీ ఈ ఘనత సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శివలక్ష్మి , పీడీ భారతితో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా చాగలమర్రి గ్రామీణ పట్టణములో నివసిస్తున్న కె.ఆంజనేయులు ధర్మపత్ని సుభద్ర ద్వితీయ కుమార్తె దివ్యశ్రీ రాష్ట్ర స్థాయి కురాష్ పోటీలకు ఎంపిక అయినందుకు మాకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ం

రెండు రోజుల నష్టాలకు బ్రేక్..

రెండు రోజుల వరుస నష్టాలకు తెరదించుతూ గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు తిరిగి పుంజుకున్నాయి. బ్రాడర్ మార్కెట్లు సైతం సానుకూలంగా స్పందించడంతో ఇన్వెస్టర్లలో

తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్లను, ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, బ్యూరో చీఫ్ అక్టోబరు 29 నంది పత్రిక : తిరుపతి నగరపాలక సంస్థ స్థానిక ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా ఓట్ల తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్లను ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పక్కగుండీగా చేపట్టాలని, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతి ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ళ, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భద్రత, రిసెప్షన్ ఏర్పాట్లు, ఇతర సౌకర్యాల కల్పనలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, ఎలక్షన్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఎన్నికల సిబ్బంది, మున్సిపల్ కార్యాలయపు అధికారులు తదితరులు పాల్గొన్నా

వైసీపీకి మరో గట్టి షాక్..
చిన్నమారివీడు గ్రామం నుండి టీడీపీలోకి భారీగా చేరికలు

ఎమ్మిగనూరు అక్టోబర్ 29 (నంది పత్రిక) గోనెగండ్ల మండలం చిన్నమారివీడు గ్రామం వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ బోయ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ బసప్ప, చంద్ర, దొరబాబు, రామచంద్ర, భూపాల్, విద్యాసాగర్, అరవింద్ మరియు వారి 80 మంది అనుచరులు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు తమ పూర్తి మద్దతు ప్రకటించి, భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీని వీడి టిడిపిలోకి చేరిన కోడూరు గ్రామ నాయకులు

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 29 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగ్రామమైన వేల్పనూరులో గురువారం చేరిక కార్యక్రమం జరిగింది. ఏ కోడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ పకీరమ్మ కుమారులు నాగరాజు నాగేశ్వరరావు మైనార్టీ నాయకులు పఠాన్ బీసీ నాయకులు మధుకుమార్ రాజశేఖర్ యాదవ్ శివప్రసాద్ ప్రహ్లాద్ తదితరులు టిడిపిలో చేరిపోయారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారందరికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ పూట మీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులందరూ ఎమ్మెల్యే బుడ్డాకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డు మధుసూదన్ రెడ్డి. నీటి సంఘం చైర్మన్ శంకర్ రెడ్డి శివకుమార్ గ్రామ టిడిపి అధ్యక్షుడు మోహన్ రెడ్డి స్టాలిన్ రాజు బూత్ కన్వీనర్ కంబగిరి రాముడు తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రతా చర్యల సమీక్ష

డోన్ నంది పత్రిక, అక్టోబర్ 29: డోన్ మున్సిపల్ సాధారణ ఎన్నికలు2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పరిశీలించారు. గురువారం డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అధికారులు చేపట్టిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు తావు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డోన్‌లో ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఎన్నికల ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సదుపాయాలపై ఆరా

డోన్ నంది పత్రిక, అక్టోబర్ 29 డోన్ మున్సిపల్ సాధారణ ఎన్నికలు2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గురువారం పరిశీలించారు. డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి, అక్కడి ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి కల్పించిన సదుపాయాలు, అవసరమైన మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఏర్పాటుల్లో ఉన్న సౌకర్యాలను సమీక్షించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహులు, డోన్ మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమం కోట్ల, కేఈ కుటుంబాలతోనే సాధ్యం

11వ వార్డు టీడీపీ అభ్యర్థి షేక్ రావూఫ్

కోట్ల సుజాతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

డోన్ నంది పత్రిక, అక్టోబర్ 29 డోన్ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి కోట్ల, కేఈ కుటుంబాలు విశేష కృషి చేశాయని, వారి హయాంలోనే మైనారిటీలకు మేలు చేసే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని 11వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ రావూఫ్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి కోట్ల సుజాతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముస్లిం మైనారిటీ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. డోన్ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్వర్, దస్తగిరి, జహీర్, 11వ వార్డు అభ్యర్థి షేక్ రావూఫ్, డిష్ రఫీ తదితరులు మాట్లాడారు. డోన్ మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్ల స్థానాలకు గాను ముస్లిం మైనారిటీలకు ఎనిమిది స్థానాలు కేటాయించి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడంపై కోట్ల కుటుంబానికి ముస్లిం మైనారిటీల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశారని వారు గుర్తుచేశారు. పట్టణంలోని కబరస్థాన్ అభివృద్ధి, గుత్తి రోడ్డులో మూగ పిల్లల మదరసా నిర్మాణం, అబ్రా మసీదుకు స్థలం కేటాయింపు వంటి పలు ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మైనారిటీల అవసరాలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేసిన నాయకత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డోన్ పట్టణంలో సుమారు 15 వేల మంది ముస్లిం ఓటర్లు ఉన్నారని, మున్సిపల్ ఎన్నికల్లో వారి ఓట్లు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం, విద్య, సామాజిక అభివృద్ధికి కట్టుబడి ఉన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మైనారిటీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు.

కోట్ల సుజాతమ్మకు మద్దతుగా నిలవాలి

మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి కోట్ల సుజాతమ్మతో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని షేక్ రావూఫ్ పిలుపునిచ్చారు. ఓటర్లు సమష్టిగా ముందుకు వచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, తమ కుటుంబ సభ్యులు, పరిచయస్తులతో కూడా ఓట్లు వేయించాలని కోరారు. మైనారిటీల సంక్షేమం, పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని టీడీపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిష్ రఫీతో పాటు పలువురు ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పంపిణీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

నిర్ణీత గడువులోగా మండలాలకు బ్యాలెట్ పేపర్లు చేరేలా చర్యలు తీసుకోవాలి

బ్యాలెట్ పేపర్ల ముద్రణలో నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : స్థానిక సంస్థల ఎన్నికలు2026లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పంపిణీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ - 2026 లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపిటిసి, జడ్పిటిసి

బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ పేపర్ల ముద్రణలో నిర్దేశిత నమూనాలు, ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయిన అనంతరం బ్యాలెట్ పేపర్ల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలాంటి అక్షర దోషాలు, ముద్రణ లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. మండలాల వారీగా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల వారీగా బ్యాలెట్ పేపర్లను క్రమబద్ధంగా విభజించి, సక్రమంగా అమర్చుకోవాలని కలెక్టర్ నోడల్ అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో బ్యాలెట్ పేపర్లు కీలకమైనవని, ఈ ప్రక్రియలో సంబంధిత అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా, బ్యాలెట్ పేపర్ల ముద్రణను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత మండలాలకు సకాలంలో చేరవేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని దశల్లోనూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పేపర్లు సకాలంలో సంబంధిత మండలాలకు చేరేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ నోడల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సంజీవ రాజు, తదితరులు పాల్గొన్నారు.

డోన్ 18వ వార్డులో కోట్ల నివేదితమ్మ విస్తృత ప్రచారం

కోట్ల సుజాతమ్మ, షేక్ సబియాను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

డోన్ నంది పత్రిక, అక్టోబర్ 29 డోన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ యువ నాయకురాలు కోట్ల నివేదితమ్మ గురువారం డోన్ పట్టణంలోని 18వ వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షేక్ సబియాతో కలిసి వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో డోన్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కోట్ల నివేదితమ్మ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి తోడ్పడే అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి కోట్ల సుజాతమ్మకు, 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షేక్ సబియాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ఆమె కృషి చేశారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం ద్వారా ప్రచారాన్ని కొనసాగించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మరింత బలం చేకూరుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏపీ ఇంటర్ విద్యార్థులకు ఊరట..

ఫీజు చెల్లింపు గడువును పొడిగించిన బోర్డు

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంటర్ బోర్డు ఊరట కల్పించింది. 2027 మార్చిలో జరగనున్న ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగించింది. వాస్తవానికి, ఫీజు చెల్లించేందుకు ఇవాళ్టితో (అక్టోబరు 29) గడువు ముగియనుండగా, విద్యార్థుల సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 10వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని బోర్డు కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గడువులోగా ఫీజు చెల్లించలేని విద్యార్థులకు మరో అవకాశం కూడా కల్పించారు. రూ.1,000 ఆలస్య రుసుముతో నవంబర్ 17వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. అయితే, ఇదే చివరి అవకాశమని, ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ గడువు పొడిగింపు ఉండబోదని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి, నిర్దేశిత గడువులోగా ఫీజు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

వైసీపీ ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థుల ఎన్నికల ప్రచార హోరు..

అడుగడుగునా జననీరాజనం పలుకుతున్న ప్రజలు..

మద్రిపాడు అక్టోబర్ 29 నంది పత్రిక: మద్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు సిగ్మెంట్ లో గల సన్నవారపల్లి , ఇర్లపాడు గ్రామాలలో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి దుగ్గిరెడ్డి మమత మరియు మద్రిపాడు వైఎస్ఆర్సిపి జడ్పీటీసీ అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మ ఎన్నికల ప్రచార హోరు ముమ్మరంగా కొనసాగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇరువురు అభ్యర్థులు గ్రామాలలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి ఫ్యాన్ గుర్తుకి తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ తమ నిస్వార్థ సేవను ప్రజలకు అందించేందుకే తాము ఎంపీటీసీ మరియు జడ్పిటిసి సభ్యులుగా నిలబడి మీ ఇంటి ముందుకి వచ్చామని నిత్యవసర సరుకుల పెంపులో ప్రస్తుత అధికారి ప్రభుత్వం నిర్లక్షణ ధోరణి ఉందని కావున ప్రజలందరూ మళ్లీ జగనన్న ఆశయాలను అనుగుణంగా మార్చుకునేందుకుగాను తమ ఓటును ఫ్యాన్ గుర్తుకి వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు అక్టోబర్ 29(నంది పత్రిక) ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి శ్రీమతి మాచాని సునీత గారు, చీణూా కూటమి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35వ వార్డు పెద్దబావి,లక్ష్మీపేటలో బోయ అరుణ గారు, 37వ వార్డు తేరు బజార్ ,మల్లారివీధిలో వీదీ మహేష్ కుమార్, 38వ వార్డు పేటతోపయ్య ఆలయం ప్రాంతంలో జనసేన అభ్యర్థి ఆదిమి సరోజ గారు, 36వ వార్డు కోట వీధిలో బీజేపీ అభ్యర్థి భోగిశెట్టి సుస్మిత , 42 వార్డు టిడిపిఅభ్యర్థి రంగస్వామి నాయుడు భార్య లక్ష్మీ దేవి గారి తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎదురైన సమస్యలను గుర్తుచేస్తూ, కూటమి ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, రూ.157 కోట్లతో 24 గంటల తాగునీటి ప్రాజెక్టు, అలాగే చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలకు, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. "అభివృద్ధి కొనసాగాలంటే, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే చీణూా కూటమి అభ్యర్థులను గెలిపించాలి" అని ఎమ్మెల్యే గారు ప్రజలను కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థికి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

- వరంగల్ తూర్పు జోన్ డీసీపీ అంకిత్ కుమార్,

- బొల్లి కుంట వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరం,

సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని వరంగల్ తూర్పు జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పేర్కొన్నారు. 'పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా, వరంగల్ సీపీ ఎన్.శ్వేత ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మామునూరు సబ్ డివిజన్ పోలీసులు ఎంజీఎం ఆసుపత్రి వైద్యుల సహకారంతో బొల్లికుంట వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 150 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరాన్ని వరంగల్ తూర్పు జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ప్రారంభించారు. రక్తదాతలకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ వారు పండ్లు, పండ్ల రసాలు (జ్యూస్) ఇతర అల్పాహార పదార్థాలను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రక్తదానం అనేది ప్రాణాల ను కాపాడే గొప్ప మానవతా సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలిచేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు.

ఏపీ మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో మానసిక ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన.

రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక): విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఏపీ మోడల్ స్కూల్స్ మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ, సానుకూల ఆలోచనలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ సమస్యలను ధైర్యంగా పంచుకోవాలని, స్నేహితులతో ఆరోగ్యకరమైన సంబంధాలను కొనసాగించాలని, చదువుతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కౌన్సిలర్లు సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, కాలేజీ స్టాప్ మరియు కేజీబీవీ ఎస్ఓ లక్ష్మీదేవి సిబ్బంది, దొర్నిపాడు కౌన్సిలర్ రామసుబ్బయ్య, ఆళ్లగడ్డ కౌన్సిలర్ విజయ్ కుమార్, చాగలమర్రి కౌన్సిలర్ సుబ్బయ్య రుద్రవరం కౌన్సిలర్ హనిఫా పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందుతాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

-సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, సుబ్బరాయుడు, పట్టణ కార్యదర్శి వేణుగోపాల్ పిలుపు.

బేతంచెర్ల అక్టోబర్ 29 (నంది పత్రిక). ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ సమస్యలుగా భావించి, నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడే సిపిఎం పార్టీ అభ్యర్థులు 22వ వార్డు ఎస్ యాస్మిన్, 23 వ వార్డు కౌన్సిలర్ వి సుబ్బరాయుడు లను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, వి సుబ్బారాయుడు, జి వేణుగోపాల్ ఓటర్లను అభ్యర్థించారు. బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ కౌన్సిలర్ ఎన్నికల సందర్భంగా బేతంచర్ల పట్టణంలోని 22 23 వార్డులలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆటో జాత విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజల్లో ఒకరిగా ఉంటూ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ సంబంధిత అధికారులు పాలకులపై ఒత్తిడి తెస్తూ పోరాటాలు నిర్వహిస్తున్నది సిపిఎం పార్టీ అని వారన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థులను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తులపై అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉండి ప్రజల పక్షాన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అండగా ఉంటారని వారన్నారు. అందుకే నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడి పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తులపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వారి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కాజా భాష, బేతంచర్ల లారీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి రామాంజనేయులు, ఎస్ కే భాష ఖాదర్, సిహెచ్ మద్దిలేటి స్వామి, ఆర్ మద్దయ్య, రాజబాబు, నాగరాజు టింగు, రామకృష్ణ, బాలకృష్ణ, ఆటో మద్దిలేటి స్వామి, షఫీ, ఖాజా హుస్సేన్, తేజ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భూభారతి, భూధాన్ భూముల వివరాలు, సర్టిఫికెట్ల జారీ, ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి కారణం లేకుండా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మీ సేవ కేంద్రాల ద్వారా అందిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా, దరఖాస్తులను సకాలంలో పరిశీలించి అందించాలని తెలిపారు.

పచ్చ దండుతో ప్రచారానికి

జెడ్ పి టి సి అభ్యర్థి తులసిరెడ్డి

బండిఅత్మకూరు నంది పత్రిక అక్టోబరు 29: పచ్చ దండుతో ప్రచారానికి జెడ్ పి టి సి అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి శ్రీకారం చుట్టారు. బండి ఆత్మకూరు మండలానికి జడ్పిటిసి అభ్యర్థిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ తరపున తులసి రెడ్డి పోటీ చేస్తున్నారు. ముందుగా గురువారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గంగా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో తులసి రెడ్డి పూజలు నిర్వహించారు. తదనంతరం మండలంలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్లు, యూనిట్లు, బూతు ఇన్చార్జీలు, నీటి సంఘం అధ్యక్షులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తల, నాయకుల సందడితో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కలకలలాడింది. గురువారం సాయంత్రం అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి చిన్నదేవలాపురం గ్రామానికి చేరుకున్నారు. నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి పార్టీ శ్రేణులను సిద్ధం చేశారు. చిన్నదేవలాపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపురెడ్డి కుంటకు చెందిన గిరిజనులు పెద్ద ఎత్తున చిన్నదేవలాపురం గ్రామానికి చేరుకున్నారు. మెడలో తెలుగుదేశం పార్టీ కండువాలు తలకు పచ్చ బ్యాడ్జీలు కట్టుకొని గిరిజనులు ఆ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తర్వాత గ్రామానికి చేరుకున్న తాతిరెడ్డి తులసి రెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని మూల కావడంతో పార్టీ నుండి ప్రచారం నిర్వహించేముందు ఇక్కడినుండే పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతూ ఉంది. పూజ అనంతరం చిన్నదేవలాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రచార అస్త్రాలుగా చేసుకొని ప్రచారానికి కదిలారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా వ్యవహరిస్తూ, పార్టీకి విస్తృతంగా సేవలందించడం వల్ల, పార్టీ తనను గుర్తించి రాష్ట్రస్థాయిలో కీలక పదవులను అందించడం జరిగిందని తులసి రెడ్డి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తలకు భవిష్యత్తులో ఎంతో గుర్తింపు లభిస్తుందన్న విషయానికి తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దినేని శివుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాబలం, రాజకీయ నాయకుల అండదండలతో సేవ చేసే భాగ్యం కల్పించాలని తులసిరెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, బూతు కన్వీనర్ లింగంపల్లి వెంకటేశ్వర్లు బంగి శ్రీనివాసులు, పాల శంకర్, కొర కంచి శంకర్, తోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు, పాల్గొన్నారు.



వీరవాసరం మండలంలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 29 నంది పత్రిక అర్నబ్ తుపాను ప్రభావంతో వీరవాసరం మండలంలో దెబ్బతిన్న వ్యవసాయ పంటలను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుపాను కారణంగా పంటలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి, ప్రభావిత ప్రాంతాల్లో పంటల పరిస్థితిని, నష్టం తీవ్రతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తుపాను ప్రభావంతో పంట నష్టానికి గురైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పంట నష్టాల అంచనాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నమోదు చేయాలని, ప్రభావిత ప్రాంతాల్లో పంటల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం వీరవాసరం మండలంలో తుపాను కారణంగా తెగిపడిన విద్యుత్ తీగలను, ఇతర నష్టం జరిగిన ప్రాంతాలను కూడా జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

గూగుల్ కొత్త 'ఏఐ'పై సుందర్ పిచాయ్ పోస్టు.. ఎలాన్ మస్క్ స్పందన

టెక్ దిగ్గజం గూగుల్ తన సరికొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడల్‌ను ఆవిష్కరించింది. 'జెమిని 4 కార్బన్' పేరుతో విడుదలైన ఈ మోడల్‌కు, అనూహ్యంగా ప్రత్యర్థి సంస్థ అధినేత ఎలాన్ మస్క్ నుంచి ప్రశంసలు లభించడం టెక్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా జెమిని 4 కార్బన్ గురించి పోస్ట్ చేయగా, దానికి ఎలాన్ మస్క్ 'ఇంప్రెసివ్' (అద్భుతం) అంటూ ఒక్క మాటలో స్పందించారు. దీనికి సుందర్ పిచాయ్ 'నమస్కారం' ఎమోజీతో బదులిచ్చారు. గతంలో గూగుల్ ఆర్థిక ఫలితాలపై కూడా మస్క్ ఇదే విధంగా స్పందించడం గమనార్హం.

అర్నబ్ తుపాను నష్టాలపై ప్రతి రెండు గంటలకు సమగ్ర నివేదిక అందించాలి....

కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 29 నంది పత్రిక అర్నబ్ తుపాను కారణంగా జిల్లాలో జరిగిన నష్టాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేసేందుకు ప్రతి రెండు గంటలకు సమగ్ర నివేదికలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించి, పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖలకు చెందిన సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి మండలం నుంచి వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, టెలికమ్యూనికేషన్స్, పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలకు సంబంధించిన నష్టం వివరాలను సేకరించాలని ఆదేశించారు. తుపాను కారణంగా ఎంత మేరకు నష్టం జరిగింది, ఇప్పటివరకు ఎన్ని పనులు పునరుద్ధరించారు, ఇంకా చేపట్టాల్సిన చర్యలు ఏమిటనే వివరాలను నిరంతరం సేకరించి, ప్రతి రెండు గంటలకు సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ, నెట్‌వర్క్ పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. విద్యుత్, నెట్‌వర్క్ వ్యవస్థలను త్వరితగతిన పునరుద్ధరించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, చేపట్టిన పునరుద్ధరణ పనుల పురోగతిపై నివేదికలు అందించాలన్నారు. అలాగే పశువులకు మేత అవసరాలు ఎక్కడైనా ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించి, అవసరమైన ప్రాంతాలకు సకాలంలో సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు వేగంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.

టీ కొట్టు నుంచి హైకోర్టుకు.. గిరిజనుల పాలిట ఆశాకిరణం!

ఒకప్పుడు టీ కొట్టులో పనిచేస్తూ జీవనం సాగించిన ఓ యువకుడు, ఇప్పుడు న్యాయవాదిగా మారి అణగారిన గిరిజన తెగల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. తమిళనాడుకు చెందిన యువ న్యాయవాది వి. అకతియన్ తన స్ఫూర్తిదాయకమైన సేవతో ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ సర్టిఫికెట్ల కోసం ఎదురుచూస్తున్న 30 కట్టునాయకన్ గిరిజన కుటుంబాలకు ఆయన అండగా నిలిచారు. ఆయన చొరవతో సర్టిఫికెట్ పొందిన ఓ యువకుడు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించి తన కలను నెరవేర్చుకున్నాడు.

వివరాల్లోకి వెళితే...తిరువణ్ణామలై జిల్లాలోని వాయలూర్ గ్రామంలోని గిరిజన కుటుంబాలు విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం అవసరమైన కమ్యూనిటీ సర్టిఫికెట్ల కోసం అధికారుల చుట్టూ ఏళ్లుగా తిరుగుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అకతియన్, 2022లో ఆ గ్రామాన్ని సందర్శించారు. వారికి అవసరమైన పత్రాలను సిద్ధం చేయడంలో, దరఖాస్తు ప్రక్రియలో సహాయం అందించారు. ఆయన చొరవతో కేవలం 15 రోజుల్లోనే 30 కుటుంబాలకు సర్టిఫికెట్లు మంజూరయ్యాయి.

వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి దస్తగిరిని గెలిపించండి.

వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి దస్తగిరికి సీపీఐ సంపూర్ణ మద్దతు.

కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి.

బేతంచెర్ల అక్టోబర్ 29 (నంది పత్రిక). బేతంచర్ల నగర పంచాయతీ ఎన్నికల్లో మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు బలపరిచిన వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరిని గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దూదేకుల దస్తగిరి, ఏఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు మధు, ప్రదీప్ లు సీపీఐ కార్యాలయం నందు తిరుమలేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ, వైఎస్ఆర్సిపి, ప్రతిపక్ష పార్టీలు కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలనే ఉద్దేశంతో స్థానిక సంస్థల ఎన్నికలలో పొత్తు ధర్మాన్ని పాటించి బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరి ని గెలిపించాలని తద్వారా బేతంచర్ల పట్టణంలో కనీస మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల అభివృద్ధికై ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచన చేయాలని సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, రాష్ట్రంలో విచ్చలవిడిగా నిత్యవసర సరుకుల ధరలు పెంచుతున్న ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేయాలని వస్తున్న చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు అందుకు సరైన అవకాశమే బేతంచర్ల లో జరుగుతున్న నగర పంచాయతీ ఎన్నికల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికై బాటలు వేసే సిపిఐ, వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, బాలు, రాముడు, సుబ్బరాయుడు, గోపి, నాగరాజు, పెంచలయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక): రుద్రవరం మండల పరిధిలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు-2026 విధుల్లో పాల్గొనే అర్హులైన ఉద్యోగులందరూ ఈ నెల 30, 31 తేదీలలో రుద్రవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులు నిర్ణీత తేదీల్లో స్వయంగా హాజరై ఓటు వేయాలని ఆయన సూచించారు. ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయంపై ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బందికి సమాచారం అందించి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

నేల ఆరోగ్య పరిరక్షణ పై రైతులకు అవగాహన .

రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక): నేల ఆరోగ్య పరిరక్షణపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. మండల పరిధిలోని యల్లావత్తుల శ్రీరంగాపురం గ్రామాలలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య ,కృష్ణమూర్తి , ఆదినారాయణ పాల్గొని నేలలు పరిశీలించి నేల పరిరక్షణ కోసం రైతు స్థాయిలో తీసుకోవాల్సిన పద్ధతులను వివరించారు. నేలలో సేంద్రియ కర్బనము తక్కువగా ఉందని వాటి పెరుగుదలకు పశువుల ఎరువు పచ్చిరొట్ట పైర్ల సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. ప్రధానంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారైనా భూసార పరీక్షలు చేయించి వాటి ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టడం, పచ్చిరొట్ట పైర్లు అయిన జీలుగ, జనుము, నవధాన్యాల సాగు చేపట్టి పొలంలో కలియ దున్నడం, పంట వ్యర్థాలను కాల్చకుండా చేనులోనే కలియదున్నడం వలన భూమిలో జీవం పెరుగుతుందని రైతులకు వివరించారు. జీవ క్రిమి నాశినులైన ట్రైకోడెర్మా, సూడోమోనాస్, సేంద్రియ ఎరువులు వాడి భూమిలో సూక్ష్మజీవుల శాతం పెంచినట్లయితేనే వేసిన ఎరువుల యొక్క వినియోగ సామర్థ్యం పెరిగి దిగుబడును తెలుసుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రోడ్డు నియమాలను పాటించాలి

- ఎస్ఐ జయశేఖర్

కొత్తపల్లి - నంది పత్రిక : ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలను పాటించాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. గురువారం మండలంలోని దుద్యాల గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైకు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ఆటోలు, ఇతర వాహదారులు తప్పకుండా ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకో రాదన్నారు. రోడ్డు నియమాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి వాహన దారుడు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు.

విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

నర్సాపురం బ్యూరో చీఫ్ అక్టోబర్ 29 నంది పత్రిక తుఫాన్ ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు.

గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితులు, పునరుద్ధరణ చర్యలపై మంత్రి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో కలిసి నరసాపురంలో సంబంధిత అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్షిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు.

విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు. అగ్రికల్చరల్, ఆక్వాకల్చర్, గృహాలకు వెంటనే విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే 2,500 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, తెలంగాణ నుంచి కూడా 500 మంది అదనపు సిబ్బందిని రప్పించడం జరిగిందని అన్నారు. వీరు నిరంతరం విధులు నిర్వహించి సాధ్యమైనంత మేర పరిస్థితి చక్కదిద్దడం జరుగుతుందని అన్నారు. వర్షా బావ ప్రాంతాలన్నీ శానిటేషన్ చేయించి బ్లీచింగ్ చేయించడం జరుగుతున్నదని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఎప్పటికప్పుడు జాతీయ రహదారులు, రోడ్లపై ఉన్న చెట్లను ఎప్పటికప్పుడు తొలగించడం జరుగుతుందని అన్నారు. ఇందుకు అవసరమైన సాస మిషన్లు కొనుగోలు చేసి అందించడం జరిగిందని అన్నారు. తుఫాను దాటికి దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, ఇతర విద్యుత్ వ్యవస్థలను గుర్తించి, మరమ్మతులు వేగవంతంగా చేపట్టాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక బృందాల ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అత్యవసర సేవలకు సంబంధించిన విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాల సమీపంలో ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు పాటిస్తూ మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. తుఫాన్ పరిస్థితులు పూర్తిగా చక్కబడే వరకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.అనంతరం నరసాపురం లోని వీవర్స్ కాలనీ లో తుఫాను వలన కురిసిన అధిక వర్షాలకు చెట్లు కూలి దెబ్బతిన్న ఇళ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. కాలనీలోని ఎస్.ఐలు, ఎస్ లావణ్య, యం. సుబ్బారావు గృహాలను మంత్రి స్వయంగా సందర్శించి వర్షానికి దెబ్బతిన్న మగ్గాలను పరిశీలించారు. చేనేత కార్మికులు ఎవరు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో విద్యుత్ శాఖ సీఎండి ఎల్. శివశంకర్, నరసాపురం, ఆర్డీవో కే దాసిరాజు, ఎమ్మార్వో, ఫైర్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖల సిబ్బంది అన్నారు..

తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడవద్దు ప్రభుత్వం తమకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

తణుకు, బ్యూరో చీఫ్ అక్టోబర్29 నంది పత్రిక జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తణుకు నియోజకవర్గం దువ్వ, ముద్దాపురం గ్రామాల్లో అర్నబ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తో కలిసి పరిశీలించారు. తుపాను ప్రభావం వలన కురిసిన అధిక వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని స్వయంగా పరిశీలించి, ప్రభావిత ప్రాంతాల్లో పంటల పరిస్థితిని, నష్టం తీవ్రతను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతుల వివరాలను, పంట నష్ట అంచనాలను క్షేత్రస్థాయిలో పర్యటించి తమకు ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. పంట నష్టాల అంచనాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నమోదు చేయాలని, ప్రభావిత ప్రాంతాల్లో పంటల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పంట నష్టపోయిన రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ సూర్యారావు, మండల తహసిల్దారు అశోక్ వర్మ , వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

800 మామిడి చెట్లను కాపాడిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ డెవలపర్.

అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధిస్తూ హైదరాబాద్‌కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ డెవలపర్ అరుదైన, ఆదర్శనీయమైన ఘనత సాధించారు. తన రెసిడెన్షియల్ ప్రాజెక్టు కోసం వందలాది చెట్లను నరికివేయడానికి బదులుగా, వాటిని విజయవంతంగా మరో ప్రాంతానికి తరలించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్‌కు చెందిన డెవలపర్ అశ్విన్ రావు, తాను చేపట్టిన 150 ఎకరాల హౌసింగ్ ప్రాజెక్టులో ఉన్న సుమారు 800 మామిడి చెట్లను కాపాడాలని నిర్ణయించుకున్నారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన లింక్ రోడ్డు కోసం ఈ చెట్లను తొలగించాల్సి వచ్చింది.

వచ్చే ఏడాది మార్చికి రైల్వే కోచ్ వర్క్ షాప్ ఫ్యాక్టరీ ప్రారంభం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూల్ సిటీ, నంది పత్రిక కర్నూలు జిల్లా పంచలింగాల వద్ద నిర్మిస్తున్న రైల్వే కోచ్ వర్క్ షాప్ ఫ్యాక్టరీ వచ్చే ఏడాది మర్చి లో ప్రారంభం కాబోతున్నట్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు...రైల్వే కోచ్ వర్క్ షాప్ ఫ్యాక్టరీని తనిఖీ చేసిన ఆయన , ఫ్యాక్టరీ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రైల్వే అధికారులు, ఎంపీ ల సమావేశంలో భాగంగా రైల్వే కోచ్ వర్క్ షాప్ పురోగతి పై చర్చించడం జరిగిందని, అందులో భాగంగా వర్క్ షాప్ ఫ్యాక్టరీని వచ్చే సంవత్సరం మర్చి లో ప్రారంభించి, మొదటి దశ నాన్ ఏసి కోచ్ రిపేర్ పనులను చెప్పడతామని రైల్వే ఉన్నతాధికారులు వెల్లడించారన్నారు.. ఈ ఈ ఫ్యాక్టరీ ద్వారా స్థానికంగా దాదాపు 1,000 మందికి పైగా ప్రత్యక్షంగా, అనుబంధ పరిశ్రమల ద్వారా మరో 3,000 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

ఆదోని మండలం-2లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరపున ప్రచారం

జి. హోసల్లి, కడితోట గ్రామాల్లో పర్యటించిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూల్ సిటీ నంది పత్రిక ఆదోని మండలం-2 పరిధిలోని జి. హోసల్లి, కడితోట గ్రామాల్లో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న జెడ్పీటీసీ అభ్యర్థి కురువ శంకరమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి సక్కరి గోవిందమ్మ తరపున కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలిసి అభ్యర్థుల గురించి వివరించారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆమె సూచించారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గురించి తెలుసుకుని, తమ గ్రామాల అభివృద్ధికి అనుగుణంగా ప్రజలు నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బాసపురం రామస్వామి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, గోపాల్ రెడ్డి, రఘు, రాగప్ప, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

మహానంది అక్టోబర్ 29 (నంది పత్రిక):- రాష్ట్రంలో నిరంతర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వారు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ తరపున తిమ్మాపురం ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉల్లి మధుమణి విజయానికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు.ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల్లో మరింత ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో ఓటర్లందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉల్లి మధుమణిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికా ఒప్పందంతో భారత్‌కు లాభదాయకమే.. ఒక్క ప్రయోజనం కూడా దెబ్బతినదు: పీయూష్ గోయల్

అమెరికాతో ప్రతిపాదిత తొలి దశ వాణిజ్య ఒప్పందంపై రైతు సంఘాల్లో నెలకొన్న ఆందోళనలను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కొట్టిపారేశారు. ఈ ఒప్పందం వల్ల భారత రైతులు లేదా ఇతర వర్గాల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగదని ఆయన గురువారం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ ఒప్పందం దేశానికి బలమైన తులనాత్మక ప్రయోజనాన్ని అందిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.“ఒప్పంద వివరాలు బయటకు వచ్చాక దేశ ప్రజలు సంబరాలు చేసుకుంటారు. మన రైతులు లేదా ఇతర భాగస్వాముల ప్రయోజనాల విషయంలో ఒక్క చిన్న అంశంలో కూడా రాజీ పడలేదని నేను ధైర్యంగా ప్రకటించగలను“ అని పీయూష్ గోయల్ అన్నారు.

ఒప్పందం నేపథ్యం ఏమిటి?

2026 ఫిబ్రవరిలో భారత్, అమెరికా ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఒక ప్రాథమిక ఫ్రేమ్‌వర్క్‌ను ఆవిష్కరించాయి.

ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

బనగానపల్లె, అక్టోబర్ 29:నందిపత్రిక ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని బనగానపల్లె కూటమి నాయకులు పేర్కొన్నారు.గురువారం బనగానపల్లెలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీడీపీ నాయకులు, బనగానపల్లె జడ్పీటీసీ షేక్ బురానుద్దీన్, జనసేన సమన్వయకర్త బోయ భాస్కర్, జనసేన నాయకులు దోడియం గుర్రప్ప, కిట్టు, బీజేపీ నాయకులు లింగన్న తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ "చెప్పాము.. చేస్తున్నాము.. చేస్తాము" అనే విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు మెగా డీఎస్సీ సహా సంక్షేమం, ఉపాధి, అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం అత్యంత అవసరమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు.అభివృద్ధికి ఎన్డీఏ విధ్వంసానికి వైఎస్సార్‌సీపీ అనే విషయాన్ని గత, ప్రస్తుత పాలనలను పరిశీలిస్తే ప్రజలే గుర్తించగలరన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రాజకీయాల్లో యువత, విద్యావంతులు, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన వారికి కూటమి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల్లోనూ సమర్థమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల మధ్య సమన్వయంతో బనగానపల్లె నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమం లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

15వ వార్డులో వైసీపీకి షాక్

టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి కూతురు

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు నగరంలోని 15వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి జలీల్ అహ్మద్ కుమార్తె ఆలియా బేగం తన భర్తతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో ఆయన సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని టీడీపీలో చేరగా, మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆలియా బేగం తెలిపారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె పేర్కొన్నారు.

గోనెగండ్ల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం.. అభ్యర్థుల గెలుపునకు సమష్టి పోరాటం

హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి డీసీసీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ

కర్నూల్ సిటీ నందిపత్రిక గోనెగండ్ల మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో నిలిచిందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోడుమూరు నియోజకవర్గం గూడూరు పంచాయతీ వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. క్రాంతి నాయుడు మాట్లాడుతూ పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించుకుని, నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని స్పష్టం చేశారు. గోనెగండ్ల మండల ప్రజలకు ప్రతి ఇంటికీ ప్రతిరోజూ తాగునీరు అందించడం, గ్రామంలోని ప్రతి వీధిలో వీధి దీపాలు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడం, మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేసి ప్రయాణికులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల శ్మశానవాటికలకు ప్రహరీ గోడలు నిర్మించి, నీటి సదుపాయం కల్పించి, పరిశుభ్రతతో పాటు అవసరమైన ఇతర వసతులు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని, గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా ఎల్ఎల్‌సీ పెద్ద కాలువ మార్గంలో సాగునీరు, తాగునీరు మండల ప్రజలకు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున గోనెగండ్ల జడ్పీటీసీ అభ్యర్థిగా ముల్లా ఓసామ, ఎంపీటీసీ అభ్యర్థులుగా అచ్చుకట్ల ఆసిఫా, గుల్లమొరుసు లక్ష్మి, ముల్లా తహేర బాను, మహమ్మద్ రఫీ, కోటినేని శేషాద్రి, పెద్ద మర్రివీడు నుంచి పి. చాంద్ బీ, వేముగోడు నుంచి డి. ప్రభాకర్ నాయుడు పోటీ చేస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం సాధించి, అంతర్గత విభేదాలకు స్వస్తి పలికి, అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గోనెగండ్ల మండల ప్రజలకు క్రాంతి నాయుడు బోయ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలెన్ కుమార్, నాగేష్, శేషన్న ఏలియా వార్డు అభ్యర్థులు జెరూష, లక్ష్మి, ఎం బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

ఆదోనిలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం అభ్యర్థుల విజయానికి గుడిసె ఆది కృష్ణమ్మ దిశానిర్దేశం

కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థి మణి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలి

కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూల్ సిటీ నంది పత్రిక ఆదోని పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల ప్రచారం, వార్డుల వారీగా సమన్వయం, అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ఆదోని పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మణి విజయానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలి. పార్టీ శ్రేణుల మధ్య ఐక్యత, క్రమశిక్షణ, సమన్వయం ఎంతో ముఖ్యం. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించా లని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ కౌన్సిలర్ అభ్యర్థులు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మణి విజయానికి కృషి చేయాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఉమాపతి, ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, గోపాల్ రెడ్డి, బుద్ధారెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అహోబిలేశుని సన్నిధిలో త్రిదండి పీఠాధిపతులు...

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని గురువారం త్రిదండి పీఠాధిపతులు త్రిదండి శతాక్షరి సంపత్కుమార రామానుజ జీయర్, త్రిదండి శతాక్షరి బృందావన రామానుజ జీయర్, త్రిదండి శఠగోపముణ్ణి రామానుజ జీయర్ దర్శించుకున్నారు. వారి రాక సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ..

చాగలమర్రి అక్టోబర్ 29 నంది పత్రిక చాగలమర్రి పట్టణంలోని గుంతపాలెం వీధి మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం డొక్కా మధ్యాహ్న భోజన పథకాన్ని వీజూా సయ్యద్ న్యామతుల్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయుల విద్యార్థులు హాజరు పట్టిలను, పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ సబ్ జైలు తనిఖీ..

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 నంది పత్రిక ఆళ్లగడ్డలోని సబ్‌జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకటశేషాద్రి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలతో మాట్లాడి వారి కేసుల పురోగతి, న్యాయవాదుల ఏర్పాటు, జైలులో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. న్యాయవాదిని నియమించుకోలేని వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు షాహినాబేగం, బాబా ఫక్రుద్దీన్, సబ్ జైల్ సూపర్డెంట్ షేక్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

అంతరిక్షంలో చైనా రహస్య విమానం.. డ్రాగన్ ప్లాన్ ఏంటి..?

అంతరిక్షంలో చైనా రహస్యంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలకు సంబంధించి అమెరికా సంచలన చిత్రాన్ని విడుదల చేసింది. చైనాకు చెందిన స్పేస్ ప్లేన్ 'షెన్‌లాంగ్' (రాష్ట్రవఅశ్రీశీఅస్త్ర), కక్ష్యలో మరో గుర్తుతెలియని వ్యోమనౌకతో కలిసి ఉన్న అరుదైన ఫొటోను అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ణ×ూా) బయటపెట్టింది. ఈ పరిణామం అంతరిక్షంలో చైనా సామర్థ్యం, దాని లక్ష్యాలపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠను రేకెత్తించింది.డీఐఏ తన 'ఛాలెంజెస్ టు సెక్యూరిటీ ఇన్ స్పేస్' నివేదికలో ఈ చిత్రాన్ని ప్రచురించింది. 2024 మే నెలలో షెన్‌లాంగ్ తన మూడో మిషన్‌లో ఉన్నప్పుడు, అమెరికాకు చెందిన వాంటోర్/మ్యాక్సార్ కంపెనీకి చెందిన 'వరల్డ్‌వ్యూ-3' శాటిలైట్ సుమారు 90 కిలోమీటర్ల దూరం నుంచి ఈ హై-రిజల్యూషన్ ఫొటోను తీసింది. ఈ ఫొటోలో షెన్‌లాంగ్ రెక్కలు, తెరిచి ఉన్న పేలోడ్ బే, అలాగే దాని వెనుక భాగంలో సోలార్ ప్యానెళ్లతో కూడిన మరో వ్యోమనౌక స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే, ఆ రెండో వ్యోమనౌక ఏంటి, వాటి మధ్య సంబంధం ఏంటనేది రహస్యంగానే ఉంది.అమెరికాకు చెందిన శ-37దీ స్పేస్ ప్లేన్ తరహాలోనే చైనా కూడా ఈ షెన్‌లాంగ్‌ను అభివృద్ధి చేసింది. దీనిని రాకెట్ ద్వారా ప్రయోగించి, కక్ష్యలో కార్యకలాపాలు నిర్వహించి, తిరిగి భూమిపై రన్‌వేపై ల్యాండ్ అయ్యేలా డిజైన్ చేశారు. ఇప్పటివరకు షెన్‌లాంగ్ నాలుగుసార్లు ప్రయోగాలు జరిపింది. 2026 ఫిబ్రవరిలో నాలుగోసారి ప్రయోగించినప్పుడు, "శాంతియుత పునర్వినియోగ వ్యోమనౌకల సాంకేతిక అభివృద్ధి కోసం" ఈ ప్రయోగం చేపట్టినట్లు చైనా ప్రకటించింది. అయితే, ఈ స్పేస్ ప్లేన్ ద్వారా ఎలాంటి ప్రయోగాలు చేస్తోందో, ఏ పేలోడ్‌లను తీసుకువెళుతోందో చైనా అత్యంత రహస్యంగా ఉంచుతోంది. గతంలో పలుమార్లు షెన్‌లాంగ్ నుంచి కొన్ని వస్తువులు కక్ష్యలోకి విడుదలైనట్లు లియోల్యాబ్స్ వంటి అంతరిక్ష పరిశోధన సంస్థలు గుర్తించాయి. ఈ తాజా ఫొటోతో, కక్ష్యలో ఇతర వ్యోమనౌకలతో అనుసంధానమయ్యే సాంకేతికతను చైనా సాధించిందని స్పష్టమైంది.

49వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు

కాటసాని రామభూపాల్ రెడ్డి విస్తృత ప్రచారం

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు అర్బన్ 49వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 49వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి సమీన భాను కి మరియు కర్నూలు నగర మేయర్ అభ్యర్థి సుశీలమ్మ కి మద్దతుగా వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి వికర్ సెక్షన్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుంటూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సమీన భాను ని గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 48 మరియు వార్డు 49వ వార్డు నాయకులు, కార్యకర్తలు,మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ హాల్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ -జిల్లా ఎస్పీ.

బేతంచెర్ల 29 (నంది పత్రిక). బేతంచర్ల నగర పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా మరియు జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్, బేతంచెర్ల పట్టణ ఎన్నికల అధికారి డి.హరిప్రసాద్ గురువారం కౌంటింగ్ కేంద్రాన్ని సంయుక్తంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, టేబుళ్ల అమరిక, సిబ్బందికి కేటాయించిన వసతులు మరియు సీసీటీవీ కెమెరాల నిఘాను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

బండిఆత్మకూరు -1 ఎంపిటిసి అభ్యర్థి బైరెడ్డి లక్ష్మీరెడ్డి ప్రచారం

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 29 : బండి ఆత్మకూరు 1 ఎంపీటీసీగా టిడిపి పార్టీ అభ్యర్థి బైరెడ్డి లక్ష్మిరెడ్డి గురువారం సాయంత్రం ఇంటింట ప్రచారం నిర్వహించారు. బండి ఆత్మకూరు లోని మఠంపేట కుమ్మరి కుంట శివాలయం ప్రాంతాలలో టిడిపి కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశీస్సులతో బండి ఆత్మకూరు 1 ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో బండి ఆత్మకూరు గ్రామం అభివృద్ధి చెందిందని, గ్రామంలో అంతర్గత రహదారులతో పాటు ఎన్నో ఏళ్లుగా ఉన్న ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.మరో రూ.2.20 కోట్ల రూపాయలతో బస్ స్టాండ్ నుండి సీసీ రోడ్లతో పాటు, వీవర్స్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అండదండలు సహకారంతో పరిష్కారం చూపినట్లు తెలిపారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనని గెలిపించాలని బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ చంద్ర శేఖర్ రెడ్డి ,వేల్పుల గంగాధర్,కోడి పుల్లయ్య ,వెంకటేష్ ,భాస్కర్,మదన గోపాల్,శివారెడ్డి,జస్వంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. హఫీజ్ ఖాన్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి యు. సుశీల కి, 7వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎం. వరలక్ష్మి కి (వైఎస్సార్‌సీపీ నాయకులు కంటూ సతీమణి) మద్దతుగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ. హఫీజ్ ఖాన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా హఫీజ్ ఖాన్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి యు. సుశీల తో పాటు, 7వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎం. వరలక్ష్మి కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. హఫీజ్ ఖాన్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.ఏ. హఫీజ్ ఖాన్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి యు. సుశీల కి, 9వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి షేక్ పి. జుబైర్ అహ్మద్ కి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సంక్షేమం మరియు పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి యు. సుశీల తో పాటు, 9వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి షేక్ పి. జుబైర్ అహ్మద్ కి సంబంధించిన ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుపానుతో కోనసీమ జిల్లాలో వేలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి: మంత్రి గొట్టిపాటి

అర్నబ్' తుపాను కోస్తా జిల్లాల్లో, ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పెను విధ్వంసం సృష్టించింది. గంటల వ్యవధిలో వేలాది విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరగడంతో పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, రహదారులపై చెట్లు విరిగిపడి రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. దెబ్బతిన్న రహదారులు, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఆయన, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి పెద్దపీట

టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ

కర్నూలు సిటీ నంది పత్రిక కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్థానిక సంస్థలకు ఆర్థిక బలోపేతం స్థానిక సంస్థల అభివృద్ధి కోసం 16వ ఆర్థిక సంఘం ద్వారా రూ.12,600 కోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రైతులకు అండగా కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పంటలకు గిట్టుబాటు ధరలు, సాగునీటి సదుపాయాలు, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పంటల నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు పరిహారం అందించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి ద్వారానే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సాహం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంతో పాటు బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బీసీ రక్షణ చట్టం–2026 ప్రస్తావిస్తూ, బీసీల హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు పేదలకు గృహ నిర్మాణం, రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, పట్టణాల మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణ కార్యక్రమాలు, రహదారుల మరమ్మతులు, కొత్త రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.పట్టణాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణఅమృత్ 2.0, ఇతర పట్టణాభివృద్ధి పథకాల ద్వారా పట్టణాల్లో మౌలిక సదుపాయాలు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.చివరిగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ పథకాల విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

487 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి
4,79,861 మంది ఓటర్లు.. 68 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం
ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు పక్కా ప్రణాళిక
అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూల్ సిటీ నందిపత్రిక కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్టోబర్ 31న పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ, నవంబర్ 1న పోలింగ్, బ్యాలెట్ బాక్సుల స్వీకరణ, భద్రత, నవంబర్ 3న ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం ఆయన నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి నగర శివార్లలోని అథెనా స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాళ్లను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్)లో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన తుది దశ శిక్షణకు హాజరై ఎన్నికల మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ఉన్న ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. అనంతరం ఎస్టీబీసీ కళాశాలలో 61వ వార్డుకు సంబంధించిన ఐదు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. నగరపాలక సమావేశ భవనంలో ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలింపు, రూట్లపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు, శాఖలను సమన్వయం చేస్తూ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఓటర్లకు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితా ప్రకారం 68 వార్డుల పరిధిలో మొత్తం 4,79,861 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,32,508 మంది పురుషులు, 2,47,295 మంది మహిళలు, 58 మంది ఇతర ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరంలో 130 ప్రదేశాల్లో 487 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 181 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 153 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 153 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. పోలీసుల సూచనల మేరకు 306 పోలింగ్ కేంద్రాల్లో 612 సిసి కెమెరాలను అమర్చినట్ల పేర్కొన్నారు. ఆయా కేంద్రాల్లో పరిస్థితులకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 23 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), 45 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు), 22 మంది జోనల్, సెక్టోరల్ అధికారులు, 68 మంది రూట్ అధికారులతో విధులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణకు 600 మంది ప్రిసైడింగ్ అధికారులు, 600 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 2,400 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించి, శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో సిబ్బంది కొరత తలెత్తకుండా అదనపు సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి విధులపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పోలింగ్ నుంచి బ్యాలెట్ బాక్సుల స్వీకరణ వరకు పాటించాల్సిన విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించినట్లు కమిషనర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు విధులను సమర్థంగా నిర్వహించేందుకు 163 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 653 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 163 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు వెల్లడించారు. ఇప్పటికే నిర్వహించిన శిక్షణతోపాటు తుది దశ శిక్షణలోనూ కౌంటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 31న పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ చేసేందుకు అథెనా స్కూల్ ప్రాంగణంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్వీకరించడం, వాటిని భద్రపరచడం, కౌంటింగ్‌కు తరలించే వరకు భద్రత కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాళ్లలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు కల్పించినట్లు వివరించారు. అథెనా స్కూల్ మైదానంలో నిష్క్రమణ కోసం ప్రత్యేక రహదారి నిర్మించినట్లు పేర్కొన్నారు.నవంబర్ 3న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 145 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి వార్డుకు ఒక టేబుల్‌తోపాటు ఎక్కువ మంది ఓటర్లు ఉన్న వార్డులకు అదనపు టేబుళ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, వేగంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో సిబ్బంది విధుల కేటాయింపు, ఓట్ల లెక్కింపు నిర్వహణ, ఫలితాల నమోదు వంటి అంశాల్లో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అక్రమ నగదు పంపిణీ తదితర అంశాలపై నిఘా ఉంచేందుకు ఆరు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, మూడు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందాలు, ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు, సిబ్బందికి అవసరమైన వసతులు వంటి అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అప్పగించిన విధులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో సమన్వయం, ముందస్తు ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ కీలకమని భావిస్తూ కమిషనర్ చల్లా ఓబులేసు వివిధ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం ద్వారా ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ, పోలింగ్ కేంద్రాల వర్గీకరణ, భద్రతా ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, మేనేజర్ జునైద్, ఆర్వో వాజిద్, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఏఈలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా హుస్సేన్ భాషా, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరమ్మ

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 నంది పత్రిక: స్థానిక కెవికె ఇండోర్ స్టేడియంలో నంద్యాల జిల్లా అమెచ్యూర్ అథ్లెటిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని స్టేట్ అసోసియేషన్ ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ దైవ సమానులు గురువు అయిన రాఘవేంద్రరావు ఆదేశాల మేరకు, ఉమ్మడి కర్నూలు జిల్లా అసోసియేషన్ ఫౌండర్ హర్షవర్ధన్ ఆశీస్సులతో, జిల్లా అధ్యక్షుడు విక్టర్, లీగల్ అడ్వైజర్ భరత్ రెడ్డి పర్యవేక్షణలో ఈ ఎన్నికలు నిర్వహించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా హుస్సేన్ భాషా, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరమ్మ, కోశాధికారిగా శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా నందు, ఈసీ సభ్యులుగా సుశాంత్, మహేష్, రాజయ్య ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంఘం అధ్యక్షుడు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నాగరాజు, హెడ్‌క్వార్టర్స్ సెక్రటరీ సురేష్ నాయుడు, గౌరవ సలహాదారు బి.హెచ్. విశ్వనాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు అథ్లెటిక్ అసోసియేషన్ ఏర్పాటు కావడం సంతోషకరమని, ఈ అసోసియేషన్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారుచేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కోరారు. అసోసియేషన్‌కు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఓబన్న, బిర్లా శ్రీను, నంద్యాల జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సుబ్బయ్య, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కేవీకే స్టేడియం కోచ్ రమణ, ఫెన్సింగ్ కోచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహించరాదు

శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రచారంపై నిషేధం
ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలి
ఓటు వేయడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదు
అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, అక్టోబర్ 30వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లోకి వస్తుందని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రచార నిషేధం అమల్లోకి వచ్చిన తర్వాత అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఎన్నికల ప్రచారం చేయరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

ఓటు వేయడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదు ఓటరు స్లిప్పు అందకపోయినా ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదని కమిషనర్ స్పష్టం చేశారు. ఓటర్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ హెచ్ టీ టీ పి యస్ ://యస్ ఈ సి – ఈ యం యస్ ఏపీ .గవర్నమెంట్ .ఇన్ /ఏపీ యస్ ఈ సి / ను సందర్శించి తమ ఓటరు వివరాలు, పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నట్లు నిర్ధారించుకుని, ఎన్నికల సంఘం ఆమోదించిన గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచార నిషేధం, ప్రవర్తనా నియమావళి, ఓటరు వివరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన 15వ వార్డు వైసీపీ నాయకుడు

కర్నూల్ సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని 15వ వార్డుకు చెందిన వైసీపీ యువ నాయకుడు శశిధర్ (చోటు) తెలుగుదేశం పార్టీలో చేరారు. వడ్డగేరిలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఆయనతో పాటు పెద్ద ఎత్తున యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ జీవితాంతం టీడీపీతోనే ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వంలో నగరంలోని ప్రతి వార్డులో అబివృద్ధి జరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. జిల్లాకు వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే కూటమి ఇలాగే అధికారంలో ఉండాలన్నారు. వైసీపీ నాయకులు మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం తప్ప ఏమి చేయలేదన్నారు. తాము అభివృద్ధి చేసి ప్రజల వద్దకు వెళ్తున్నట్లు మంత్రి చెప్పారు. పార్టీలో చేరిన శశిధర్ మాట్లాడుతూ తనతో పాటు వందల మంది యువకులు టీడీపీకి మద్దతుగా వచ్చారని చెప్పారు. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు.

పార్టీలో కష్టపడిన ప్రతి సైనికుడికి గుర్తింపు పక్కా: జనసేన కడప పార్లమెంటరీ నిర్వాహక దళ్ శీలంశెట్టి లక్ష్మయ్య

పోరుమామిళ్ల, అక్టోబర్ 29 (నంది పత్రిక): "జనసేన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి తప్పకుండా తగిన గుర్తింపు మరియు పదవి దక్కుతాయి" అని జనసేన పార్టీ కడప పార్లమెంటరీ నిర్వాహక దళ్ శీలంశెట్టి లక్ష్మయ్య స్పష్టం చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

12 ఏళ్ల నిబద్ధతకు దక్కిన గౌరవం: పోరుమామిళ్ల మండలంలో గత 12 సంవత్సరాలుగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా నిబద్ధతతో సేవలు అందించానని లక్ష్మయ్య గుర్తుచేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాను చేసిన కృషికి ఫలితంగానే, స్థానిక పోరుమామిళ్ల–1 స్థానం నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణుల ఆదరాభిమానాలతో తనను ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

నా వెనుక ఉన్న బలం నా భార్య & తోటి మిత్రులు: తన రాజకీయ ప్రయాణంలో ఎదురైన ప్రతీ సవాలును దాటుకుని ముందడుగు వేయడంలో తన భార్య శీలంశెట్టి విజయలక్ష్మి పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. "నా ఎదుగుదలకు నా భార్య ఎంతో ప్రోత్సాహాన్ని అందించి, వెన్నుముకగా నిలిచింది" అని భావోద్వేగానికి గురయ్యారు. అదేవిధంగా, కష్టకాలంలో తన వెంబడి నడిచి, విజయంలో భాగస్వాములైన తోటి మిత్రులకు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

పోరుమామిళ్ల పట్టణాభివృద్ధే లక్ష్యం: ఎంపీటీసీగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండే పోరుమామిళ్ల పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి ఒక సామాన్య శ్రామికుడిలా నిరంతరం శ్రమిస్తానని, తనలాగే పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికీ రాబోయే రోజుల్లో తగిన పదవులు దక్కేలా తనవంతు ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

కర్నూలు మున్సిపల్ ఎన్నికల్లో కూటమిదే విజయం

ప్రజల ఆశీర్వాదాలే మాకు బలం: మంత్రి టీజీ భరత్

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు నగర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ నగరంలో సైకిల్ యాత్ర చేపట్టారు. నగరంలోని నమస్తే ఫంక్షన్ హాల్ వద్ద సైకిల్ యాత్ర ప్రారంభించిన మంత్రి 1, 3, 4, 5, 6, 7, 8, 9, 10వ వార్డుల మీదుగా సాగింది. సైకిల్‌పై పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నాలుగు నెలల కాలంలో కర్నూలు నగర అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నగర అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నామని మంత్రి వెల్లడించారు. కర్నూలు నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. నగర అభివృద్ధి ఒక క్రమపద్ధతిలో కొనసాగేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వివరించారు. కర్నూలు నగరంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ఎంతో అవసరమని మంత్రి టీజీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్పొరేటర్, మేయర్ అభ్యర్థినీ ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రజల మద్దతుతో కర్నూలును మరింత అభివృద్ధి చేస్తాం

సైకిల్ యాత్ర సందర్భంగా మంత్రి టీజీ భరత్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. నగర ప్రజల ఆశీస్సులతో కర్నూలును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, కర్నూలు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు నగర పంచాయతీలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది యన్ డి ఎ కూటమి తరపున బిజెపి పార్టీ 11 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లేష్ నాయుడు తన వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి నిర్వహించి మాట్లాడుతూ వార్డులోని ఓటర్లను, స్థానిక ప్రజలను కలుసుకొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు గూడూరు నగర పంచాయతీలో యన్ డి ఎ కూటమి పాలన ఏర్పడితే పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ప్రజలకు తెలియజేశారు అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యన్ డి ఎ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు గూడూరు నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి డమాం సునీతా బాయి కమలం గుర్తుపై వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల గుర్తులపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రచారంలో ప్రజలను కోరారు ఈఎన్నికల ప్రచారంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి చంద్రమౌళి నాగూరురు రాఘవేంద్ర గీతామాధురి వేల్పులగోపాల్ పొన్నకల్ వెంకటేష్ గోరంట్ల శ్రీరాములు ఆనంద్ మధు తారక్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

డోన్‌లో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం

24, 28వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం

డోన్ నంది పత్రిక, అక్టోబర్ 29: డోన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం డోన్ పట్టణంలోని 24, 28వ వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. డోన్ పట్టణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బోయ చైతన్యతో పాటు 24, 28వ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు రాఘవేంద్ర రెడ్డి, మిట్ట ఉమామహేశ్వరిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలను పేరుపేరునా పలకరిస్తూ, ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డుల్లో ప్రజలతో మమేకమవుతూ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బోయ చైతన్య, కౌన్సిలర్ అభ్యర్థులు రాఘవేంద్ర రెడ్డి, మిట్ట ఉమామహేశ్వరి,మాజీ చైర్మన్ సప్త శైల రాజేష్,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వై.యస్.ఆర్.సి.పి.కి ఇవే చివరి ఎన్నికలు కావాలి

కూటమి పార్టీలను అఖండ మెజార్టీతో ఆశీర్వదించండి,

కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూల్ సిటీ నంది పత్రిక ప్రస్తుతం రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, బి.జె.పి. జనసేన పార్టీల అభ్యర్థులను మున్సిపల్ మేయర్లు, ఛైర్మన్లు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, జడ్.పి.టి.సి. యం.పి.టి.సి. సభ్యులుగా అఖండ మైన మెజార్టీతో గెలిపించి, వై.యస్.ఆర్.సి.పి. పార్టీకి జగన్మోహన్రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా మరోసారి అమూల్యమైన ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలనీ కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు. జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడు గతంలో వై.యస్. జగన్మోహన్రెడ్డి ఒక్క అవకాశమిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు కళ్ళబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వై.యస్.ఆర్.సి.పి. జగన్మోహన్రెడ్డి మరియు వారి అనుచరులు ప్రజలను దోచుకోవడం, దాచుకోవడం, ప్రశ్నించిన వారిని నరుకడం. తప్ప ఒక ప్రాజెక్టు నిర్మించిందిగానీ, ఉ ద్యోగవకాశాలు కల్పించిందిగానీ, మరో కార్యక్రమం చేపట్టలేదనీ, అందువల్లనే రాష్ట్ర ప్రజలు 2024లో జరిగిన ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపారనీ తిరిగి ప్రస్తుం మరలా ప్రజల మధ్యకు వచ్చి ఓట్లు అడుగుతున్నారనీ, వీరి ఆరాచకాల వల్ల రాష్ట్రం ఎంతో వెనుకపడిపోయిందనీ,

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ప్రదాని మోది సహకారంతో జనసేన నాయకుడు పవణ్కళ్యాన్, మంత్రివర్యుల నారా లోకేష్ ఎంతో సమన్వయంతో ఒక పక్క ప్రాజెక్టులను అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూరిచేసేందుకు కృషిచేస్తూ.

నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగవకాశాలు కల్పించేందుకు రాష్ట్రానికి పరిశ్రమలను రప్పించడం. లక్షలాది పెట్టుబడులను ఆకర్షించి ముందుకు వెల్తు రాష్ట్రాభివృద్ధికై కృషిచేస్తున్నారనీ, ఇలాంటి వారి నాయకత్వంలో రాష్ట్రంలోని నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, బి.జె.పి., జనసేన కూటమి పార్టీల అభ్యర్థులను మెజార్టీతో గెలిపించుకొని మాటలతో ప్రజలను మరోసారి మోసగించాలనుకుంటున్న వై.యస్. జగన్మోహన్రెడ్డికి వారి పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా బుద్ధి చెప్పాలని రాష్ట్రంలోని ప్రజానీకానికి విజ్ఞప్తిచేస్తున్నా. జగన్మోహన్రెడ్డి, వారి తండ్రి వై.యస్. రాజశేఖరరెడ్డి గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికని వారి సొంత జిల్లా కడపకు కనీసం నీటిని ఇవ్వలేదనీ. అయితే చంద్రబాబునాయుడు గారు పులివెందులకు కూడా నీటినిచ్చి కడప ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారనీ, అందువల్లనే కడప ప్రజలు చంద్రబాబునాయుడు కి అండగా నిలిచి, తెలుగుదేశం, బి.జె.పి. జనసేన అభ్యర్థులను ఆశీర్వదించారనీ, రాష్ట్రంలోని ప్రజలు కూడా ఇలాగే తీర్పునివ్వాలని పిలుపునిచ్చారు. కడప జిల్లాకు వచ్చిన జగన్మోహన్రెడ్డి పబ్లిక్ మాట్లాడుతూ బెదిరింపులకు దిగడం, వారి సహజనైజానికి నిదర్శనమని తెలిపారు. ఇలాంటి వ్యక్తిని ఓటు ద్వారా మడిచికొట్టాలనీ ఓటు అనే ఆయుధం విలువఏమిటో మరోసారి జగన్కు రుచిచూపించాలనీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గెలుపుతో పురపాలక, నగరపాలక, జిల్లా పరిషత్, మండల పరిషత్లలో విజయము రాబోయే 2029లో రాష్ట్రంలో తిరిగి తెలుగుదేశం పార్టీ పచ్చజెండా ఎగిరేందు నాంధీ కావాలనీ తెలియజేస్తున్నాను.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో ఘనంగా హోమం పూర్ణాహుతి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో పవిత్రోత్సవాల 4 వ రోజు హోమం, పూర్ణాహుతి కార్యక్రమం వేదపండితులు ఘనంగా నిర్వహించారు. వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల స్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారిని పవిత్ర మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం సమస్త భక్తులకు కలగాలని వేదమంత్రోచ్చారణల నడుమ సంకల్పం చేసి హోమం నిర్వహించారు. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. శ్రీ ప్రహ్లాద వరదస్వామి అమృతవల్లి అమ్మవారి మూల విరాట్ కు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు

డోన్ అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి

27వ వార్డులో కోట్ల సుజాతమ్మ, బీజేపీ అభ్యర్థి కమలేశ్ విస్తృత ప్రచారం

డోన్ నంది పత్రిక, అక్టోబర్ 29 డోన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 27వ వార్డులో కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ బీజేపీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కమలేశ్‌తో కలిసి గురువారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో డోన్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతో మరోసారి అవకాశం కల్పిస్తే డోన్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. డోన్ పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి, వార్డుల వారీగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అనంతరం 27వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి కమలేశ్‌ను పరిచయం చేస్తూ, వార్డు అభివృద్ధికి ఆయనకు అవకాశం కల్పించాలని కోట్ల సుజాతమ్మ ప్రజలను కోరారు. కమలేశ్‌కు కేటాయించిన కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఓటర్లను కలుస్తూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

కల్లూరు అర్బన్ లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

36వ వార్డు వి శైలజ యాదవ్, 37వ వార్డు రెడ్డిపోగు మరియమ్మల విజయం కోసం రోడ్ షో

టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు అర్బన్ 36 వ వార్డ్ అభ్యర్థి వి శైలజ యాదవ్ కి, 37వ వార్డు ఆర్ మరియమ్మ,మేయర్ అభ్యర్థి బొల్లేదుల విజయ ప్రత్యూషకి మద్దతుగా పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఇంటింటి ప్రచారం చేసి రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు సైకిల్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కానుగల రామకృష్ణ, మల్లి, రెడ్డిపోగు చిరంజీవి, రేణుకమ్మ, గుణంపల్లి శ్రీనివాస రెడ్డి, గోపి, తదితరులు పాల్గొన్నారు

19వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగేంద్ర మూర్తి ఇంటింటి ప్రచారం

డోన్ నంది పత్రిక అక్టోబర్ 29 డోన్ పట్టణంలోని 19వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగేంద్ర మూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను కలుసుకుని పార్టీ విధానాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బోయ చైతన్యకు, కౌన్సిలర్ అభ్యర్థి నాగేంద్ర మూర్తికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థులు వార్డులోని ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రజలతో చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకుని, ఎన్నికల అనంతరం వాటిని పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. వార్డులో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలు పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ బాబు, రహంతుల్లా, రమణమూర్తి, అబ్దుల్లా, యూసుఫ్, వాలంటరీ భాష, రఫీ, చిన్న తదితరులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ం

జేఈఈ మెయిన్ 2027: దరఖాస్తుదారులకు ఎన్టీఏ అలర్ట్

జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2027కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) కీలక సూచనలు జారీ చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో, విద్యార్థులు అప్లికేషన్ నింపేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ సలహాలు పాటించాలని గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ముఖ్యంగా డిజిలాకర్ ఆధారాలను, ఇతర ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించింది. "జేఈఈ మెయిన్ 2027 అభ్యర్థులు తమ ప్రయాణాన్ని సజావుగా ప్రారంభించేందుకు, దరఖాస్తు నింపడానికి ముందే మూడు విషయాలు సిద్ధంగా ఉంచుకోవాలి" అని ఎన్టీఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. విద్యార్థులు తమ సొంత డిజిలాకర్/జనప్రిచయ్ వివరాలనే వాడాలని, డిజిలాకర్ రీ-కేవైసీని ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించింది. అలాగే, దరఖాస్తులో నింపే పేరు, పుట్టిన తేదీ వివరాలు పదో తరగతి సర్టిఫికెట్‌లోని వివరాలతో కచ్చితంగా సరిపోలాలని స్పష్టం చేసింది. "జాగ్రత్తగా దరఖాస్తు చేసి, మీ ఉత్తమ ప్రదర్శన ఇవ్వండి!" అని ఎన్టీఏ పేర్కొంది. జేఈఈ మెయిన్ 2027 కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ 24న ప్రారంభం కాగా, నవంబర్ 22 వరకు కొనసాగుతుంది. తొలి విడత (సెషన్ 1) పరీక్షలు 2027 జనవరి 20, 21, 22, 23, 24, 28 తేదీల్లో పలు షిఫ్టులలో నిర్వహిస్తారు.

29వ వార్డు కౌన్సిలర్ కు మద్దతుగా టిడిపి నాయకులు ప్రచారం

నంది పత్రిక ఆత్మకూరు.. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీ 29వ వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి రాజమత్ ఖాజా వైజ్ కర్నీ కి మద్దతుగా కప్పల కుంట వీధిలో ఎన్నికల ప్రచారంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి ఆత్మకూరు మున్సిపాలిటీలో సిసి రోడ్ల నిర్మాణం ఇంటి ఇంటికి మంచినీటి కుళాయిలు డ్రైనేజీ కాలువలు ఎన్ డి ఎఫ్ ప్రభుత్వము చేపట్టినటువంటి ఆత్మకూరు మున్సిపల్ అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తుఅదేవిధంగా టిడిపి 29వ వార్డు కౌన్సిలర్ కి కోట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించడం జరిగింది ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి సీనియర్ నాయకుడు కంచర్ల గోవింద రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా.ఆవుల గోవింద రాజులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్ మహమ్మద్, జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి శాఖమూరి గిరిరాజు, షాబుద్దిన్, అబ్దుల్లాపురం బాషా, నాఘుర్ ఖాన్, శంకర్, శాలిపహిల్వాన్, కౌన్సిలర్ లాలు తదితరులు ఆత్మకూరు మున్సిపాలిటీ లో జోరుగా ప్రచారం కొనసాగించారు .

ఇక కబ్జా కుదరదు.. ఆర్.కె.పురం చెరువుకు 'హైడ్రా' కంచె

హైదరాబాద్‌లోని ఆర్.కె.పురం చెరువు ఆక్రమణల పర్వానికి హైడ్రా (న్ణ=ూూ) గురువారం శాశ్వత అడ్డుకట్ట వేసింది. భవిష్యత్తులో మళ్లీ కబ్జాలకు ఆస్కారం లేకుండా చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో పటిష్ఠమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆక్రమణల సమస్యకు ఈ చర్యతో పరిష్కారం లభించినట్లయిందొ ఈ కార్యక్రమానికి ముందు, చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. కొందరు వ్యక్తులు ప్రీకాస్ట్ గోడలు, కంచెలు వేసుకుని తమ ఆధీనంలోకి తీసుకున్న భూములను స్వాధీనం చేసుకున్నారు.

కర్నూలు మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు

33, 35, 42వ వార్డుల్లో సభలకు హాజరైన కాటసాని రాంభూపాల్ రెడ్డి

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కల్లూరు అర్బన్ పరిధిలోని 33, 35, 42వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా 33వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి గాజుల శ్వేతా రెడ్డి , 35వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఆదినారాయణమ్మ , 42వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రాజేశ్వరమ్మ కి మద్దతుగా కాటసాని రామభూపాల్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ, ప్రజల్లోకి వెళ్లి అభ్యర్థుల గెలుపు కోసం కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ కార్యక్రమంలో 33,35,42వ వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

42వ డివిజన్‌లో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

కడప, అక్టోబర్ 29 (నంది పత్రిక రిపోర్టర్)కడప నగరంలోని 42వ డివిజ న్‌లో కూటమి కార్పొరేటర్ అభ్యర్థి జావిద్ భాష ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి మేయర్ అభ్యర్థి మట్లి సువర్ణ పాల్గొని ప్రజలను కలిసి తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా మట్లి సువర్ణ మీడియాతో మాట్లాడుతూ, గత పాలకులు కడప నగర అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. కూటమికి ఒక అవకాశం కల్పిస్తే కడప నగరాన్ని దేశంలోనే ఐదవ అభివృద్ధి చెందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలందరూ ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకుని మేయర్ అభ్యర్థిగా తనకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ అహ్మద్, భాష మహమ్మదీన్, అక్రమ్, అన్వర్, షఫీ, మహాభాష దస్తగిరి, ఖలీల్ భాషాతో పాటు పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం ఎన్డీయో కూటమితో సాధ్యం : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మహానంది అక్టోబర్ 29 (నంది పత్రిక) రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమం కేవలం ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి కూటమి నాయకులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు మరియు కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఐదేళ్ల ప్రజావ్యతిరేక పాలనకు స్వస్తి పలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లందరూ సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి, కూటమి మద్దతుతో బరిలో నిలిచిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ద్వారా స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసుకోవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి కిలారి లక్ష్మీదేవి, ఎంపీటీసీ అభ్యర్థులు బుడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పడకండ్ల శ్రీదేవి, మాజీ ఎంపీపీ యశస్విని రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివ శంకర్ చౌదరి, టీడీపీ నాయకులు శ్రీశైలం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ రవి స్వామి,శశికళ కొండారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,కూటమి పార్టీల ప్రముఖ నాయకులు,పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి టీజీ భరత్

అవుట్‌డోర్ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నాం
63వ వార్డులో టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో వాకర్స్‌తో ఆయన మాట్లాడి, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీనికి వాకర్స్ సానుకూలంగా స్పందిస్తూ కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధి

కర్నూలు అవుట్‌డోర్ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. సుమారు రూ. 3.5 కోట్లతో స్టేడియంలో అభివృద్ధి పనులు చేపట్టామని, వాలీబాల్, పికిల్‌బాల్ వంటి క్రీడలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. సింథటిక్ వాకింగ్ ట్రాక్ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ స్టేడియంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.కర్నూలు నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని మంత్రి తెలిపారు. నగర అభివృద్ధిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. 63వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలోని 63వ వార్డులో టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి అమ్రీనా ఖాతూన్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగర అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. టీడీపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించండి

40, 41, 46 వ వార్డులలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఇంటింటి ప్రచారం

కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు అర్బన్ 40, 41, 46 వ వార్డ్ లలో కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 40 వ వార్డులో చిన్న మారెన్న, 41 వ వార్డులో పూల శివశంకరన్న 46వ వార్డులో వై సోమేశ్వరీలను కర్నూలు నగర మేయర్ అభ్యర్థి బుల్లెద్దుల విజయ ప్రత్యూషను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సైకిల్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి దేవేందర్ రెడ్డి, శేఖర్ చౌదరి, అయ్యపు రెడ్డి, మాజీ ఎంపీటీసీ పూల ఆంజనేయులు, శ్రీశైలం బోర్డు సభ్యురాలు శివమ్మ, 46 వ వార్డు నాయకులు పియు మాదన్న,జవ్వాజి గంగాధర్ గౌడ్, భాస్కర్ గౌడ్, రఫీ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ గౌడ్, బిసన్న గౌడ్, తులసి కృష్ణ, కృష్ణం రాజు,జంగాల సుంకన్న 40 వ వార్డ్ లక్ష్మీపురం గ్రామ నాయకులు జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ అకేపోగు వెంకటస్వామి, రాధాకృష్ణ రెడ్డి, రామిరెడ్డి, శివ,వేముల హరి, కళ్యాణ్,పాల్గొన్నారు

చెప్పాం... చేస్తున్నాం... చేస్తూనే ఉంటాం!

మేయర్ 48,49 వార్డు టీడీపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి
అభివృద్ధి చేయడం మా పని టీడీపీ కి ఓటు వేయడం మీ పని
భారీ ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ

కర్నూల్ సిటీ నంది పత్రిక పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు, యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో గురువారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. కల్లూరు మండలం పరిధిలోని 48వ వార్డులో నాగులకట్ట ఆఫీస్ నుండి మారుతి నగర్, రాఘవేంద్ర నిలయం, రామాయలం నుండి ఆచారి బంకు మీదుగా సెంటర్ వరకు వరకు, అలాగే 49వ వార్డులో ఎల్లమ్మ గుడి, ఇందిరా గాంధీ బీడీ వర్కర్స్ కాలనీ మీదుగా సింగిల్ ట్యాంక్ నుండి సెంటర్ వాసుహోటల్ మీదుగా నాగులకట్ట ఆఫీస్ వరకు టీడీపీ నాయకులు ప్రచారం జోరుగా నిర్వహించారు.ప్రతి కాలనీ, ప్రతి వీధి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి జరుగుతున్న మేలును ప్రజలకు తెలియజేశారు.

భారీగా తరలివచ్చిన జనసమూహం మధ్య టీడీపీ నాయకుల ప్రచారం కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష ని, 48వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుతారు రాఘవేంద్ర ని, 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బి. శివ పార్వతి ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు కె. శివ, 11వ క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, 48వ వార్డు ఇన్చార్జి నాగేశ్వర రావు, టీడీపీ సీనియర్ కార్యకర్తలు కృష్ణవేణి, యశోద, విష్ణు ఇమ్మానియేల్, చిన్న మస్తాన్ భాషా,పెద్ద మాధవస్వామి, బసవరాజు, మధు, భూపాల్, రఘు మెడికల్స్, సుంకాచారి, రాఘవేంద్ర, ఎన్టీఆర్ నగర్ సోమన్న, జిన్ను సోమన్న,శివ తేజ, తలారి శివ, షేక్షా, చందు, నూర్ అహ్మద్ తదితరులు భారీగా తరలివచ్చిన జనాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం

- ఎంపీటీసీ అభ్యర్థి సోమల సుధాకర్ రెడ్డి

కొత్తపల్లి - నంది పత్రిక : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచాలు చేస్తుందని, ప్రజా స్వామ్యాన్ని కూనీ చేస్తుందని ఇందుకు స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలని గువ్వలకంట్ల ఎంపీటీసీ అభ్యర్థి సోమల సుధాకర్ రెడ్డి, శివపురం ఎంపీటీసీ అభ్యర్థి మహమ్మద్ గౌస్లు అన్నారు. గురువారం మండలంలోని గువ్వలకంట్ల. జి.వీరాపురం, సింగరాజు పల్లె గ్రామాలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను అబద్దపు హామీలతో మోసపుచ్చుతుందని ప్రజలు ఓటు హక్కుతో సరైనా సమాదానం చెప్పాలన్నారు. మహిళలలకు నెలకు రూ. 1500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ. 30000. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్ట పరిహారం ఇవ్వకుండా అన్ని వర్గాల ప్రజలను కూదేలు చేస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా వైఎస్సార్సీపీకే సాధ్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వారి వెంట సింగిల్ విండో మాజీ చైర్మన్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివన్న, వైఎస్సార్సీపీ నాయకులు రవీంద్రా రెడ్డి, చంద్రమౌళి, బిచ్చన్న. రత్నాకర్. రాజ్ కుమార్, బాలరాజు, విజేయుడు, నాగేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కడప అభివృద్ధి కొరకు కూటమికి ఓటు వేయండి

ఎమ్మెల్యేలు కృష్ణ చైతన్య రెడ్డి,మాధవి రెడ్డి

కడప అక్టోబర్ 29 (నంది పత్రిక రిపోర్టర్)కడప అభివృద్ధి కొరకు కూటమి మేరభ్యర్థి మట్లి సువర్ణ కు ఓటు వేయించి గెలి పించాలని కమలాపురం శాసనసభ్యుడు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఈ సందర్భంగా చింతకొమ్మలదిన్నె మండలం లోని ఊటుకూరు వద్ద జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వాలు కడపను భ్రష్టు పట్టించాయని తెలిపారు. ఇప్పుడు జరిగే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్య ర్థిని గెలిపిస్తే రాష్ట్రంలోనే బెస్ట్ కార్పొరేషన్ గా నిలబెడతామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్మశానానికి వంకలు ఒక బ్రిడ్జి కావాలని డ్రైనేజ్ వ్యవస్థను బాగుపరచాలని రోడ్లను వేయాలని వారు కోరారు. వీటన్నిటికీ ప్రభు త్వం అండగా ఉంటుందని త్వరలోనే ప్రతి సమస్యకు పరిష్కారం చేసి చూపిస్తామని కూటమి మే అభ్యర్థి సువర్ణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి తామర వేణి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత

కర్నూల్ సిటీ నంది పత్రిక రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం. భారతదేశంలో శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ సమూలంగా అమలు అవుతుందంటే భారత రాజ్యాంగంతోనేనని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. కర్నూల్ నగరంలో కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా డాక్టర్ కే తామర వేణి పోటీ చేస్తూ ప్రచారం జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత పాల్గొన్నారు. దేశంలో ఎన్డీఏ పాలనలో రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన కొనసాగిస్తున్నారని, రాజ్యాంగం పరిరక్షింపబడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మీసాల సుమలత తెలిపారు. బి క్యాంపు క్వార్టర్స్ లో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి డాక్టర్ కే తామర వేణి ఇంటింటి ప్రచారం చేశారు.

ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం

హస్తానికి ఓటు వేసి రుణం తీర్చుకోండి

కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి డాక్టర్ కె. తామర వేణితో కలిసి ప్రచారంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి జె. లక్ష్మీ నరసింహ యాదవ్

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి డాక్టర్ కె. తామర వేణి, 63, 9, 10 వార్డులలో షేక్ ఖాజా మున్నీ, మహమ్మద్ గౌస్, మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ అభ్యర్థులతో

కలిసి జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఏఐసీసీ సభ్యులు జె. లక్ష్మీ నరసింహ యాదవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను, స్థానిక ఓటర్లను కలిసి ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని కనుక కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రుణం తీర్చుకోవాలని ముస్లిం మైనార్టీలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను, ప్రజల సంక్షేమం కోసం పార్టీ చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. కర్నూలు నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్యం, రహదారుల అభివృద్ధి వంటి ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి, ఎన్నికల్లో విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటికీ వెళ్లి పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని జె. లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జావీద్ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

కర్నూలు నగర అభివృద్ధికి సమసమాజ పార్టీ కృషి చేస్తుంది

మేయర్ అభ్యర్థి సర్దార్ విజయలక్ష్మికి మద్దతు ఇవ్వాలని పార్టీ నాయకుల విజ్ఞప్తి

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జాతీయ సమసమాజ పార్టీ ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు తెలిపారు. కర్నూలు నగర మేయర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సర్దార్ విజయలక్ష్మికి ప్రజలు తమ మద్దతు తెలిపి, బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కర్నూలు నగరంలోని స్థానిక బిర్లా కాంపౌండ్‌లో జాతీయ సమసమాజ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు ఏపీ రామయ్య యాదవ్, పార్టీ నాయకుడు సింధు నాగేశ్వరరావు యాదవ్, మేయర్ అభ్యర్థి సర్దార్ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి సమసమాజ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సర్దార్ విజయలక్ష్మికి ప్రజలు తమ ఓటు బ్యాట్ గుర్తుపై వేసి మద్దతు అందించాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, నగర భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మేయర్ అభ్యర్థితో పాటు జాతీయ సమసమాజ పార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మేనియా పార్లమెంట్‌లో ఎంపీల ముష్టియుద్ధం.. ప్రజలు చూడాలని లైవ్ ఆపని స్పీకర్!

ఆర్మేనియా పార్లమెంటులో అసాధారణ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య వాగ్వాదం తారాస్థాయికి చేరి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ప్రత్యక్ష ప్రసారం జరుగుతుండగానే ఎంపీలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు, తన్నుకున్నారు. ఈ గొడవలో ఒక ఎంపీ కుర్చీ విసిరి దాడి చేయగా, మరొకరు నీళ్లు చల్లుకుని సభలో గందరగోళం సృష్టించారు. గురువారం ఆర్మేనియా నేషనల్ అసెంబ్లీలో ఆడిట్ ఛాంబర్ సభ్యుడి ఎన్నికపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రధాని నికోల్ పషిన్యాన్ నేతృత్వంలోని అధికార సివిల్ కాంట్రాక్ట్ పార్టీ ఎంపీ టరాన్ వఖోయాన్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష స్ట్రాంగ్ ఆర్మేనియా పార్టీపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ పార్టీ నేత సరేక్ కారపెత్యాన్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ, ఆయన బంధువు చేసిన పాత వ్యాఖ్యలను గుర్తుచేశారు. దీంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ క్రమంలోనే సరేక్ కారపెత్యాన్ పోడియం వద్దకు దూసుకురావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రతిపక్ష ఎంపీ గార్నిక్ దావ్యాన్ తొలి పిడిగుద్దు విసిరారని స్పీకర్ తెలిపారు. అనంతరం సభ మొత్తం రణరంగంగా మారింది. డిప్యూటీ స్పీకర్ వాహగ్న్ అలెక్సాన్యన్ ఏకంగా ప్రతిపక్ష సభ్యులపైకి కుర్చీ విసిరారు. ఈ ఘర్షణలో ప్రతిపక్ష ఎంపీ ఆండ్రానిక్ గెవోర్గ్యాన్ ముక్కు పగిలి రక్తం కారగా, మరో ఎంపీ రూబెన్ ళితార్యాన్ దుస్తులు చిరిగాయి. దీంతో పార్లమెంటు భవనం వద్దకు అంబులెన్స్‌ను పిలిపించారు. కొట్లాటను ఘర్షణను చూస్తూ ఉండిపోయిన స్పీకర్ రూబెన్ రూబిన్యాన్, ఎంపీల ప్రవర్తనను ప్రజలు చూడాలనే ఉద్దేశంతోనే తాను ప్రత్యక్ష ప్రసారాన్ని కొనసాగించానని స్పష్టం చేశారు. అనంతరం సభను వాయిదా వేశారు. ఈ ఘటనపై స్పందించిన ప్రధాని నికోల్ పషిన్యాన్, హింసకు పూర్తి బాధ్యత ప్రతిపక్షాలదేనని ఆరోపించారు. తమ పార్టీ ఎంపీల చర్యలను సమర్థిస్తూ, కుర్చీ విసరడం "సరైన ప్రతిచర్య" అని వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రతిపక్షాలు తమ స్థానం తెలుసుకోవాలని, లేదంటే ఇలాంటి పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

గాలివీడులో జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు గడపగడపకు ఎన్నికల ప్రచారం

రాయచోటి అక్టోబర్ 29 (నంది పత్రిక రిపోర్టర్) అన్నమయ్య జిల్లా అక్టోబర్ 29 అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలంలోని తూముకుంట, వెలిగల్లు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. సీతారామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తో కలిసి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అడుగడుగునా ప్రజల ఆత్మీయ పలకరింపులు మహిళల మంగళహారతులు పూలదండలతో ఘన స్వాగతాలు కార్యకర్తల నినాదాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో నాయకులు ముందుకు సాగారు.అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం ప్రజల ఆకాంక్షలే ప్రాధాన్యం!రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు.పాలకొండరాయుడు కుటుంబ వారసత్వంగా ప్రజలతో విడదీయలేని అనుబంధం గాలివీడు అభివృద్ధే లక్ష్యం గా పని చేస్తామన్నారు.ప్రజల ఆదరాభిమానాల మధ్య సాగిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నవంబర్ 5, 2026 గురువారం జరిగే ఎన్నికల రోజున గాలివీడు మండల ప్రజలు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి, తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

డణాపురంలో టీడీపీబీజేపీ కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం.

జడ్పీటీసీ అభ్యర్థి శంకరమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి నిత్యానందకు మద్దతుగా ప్రచారం.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదోని మండలం–2 పరిధిలోని డణాపురం గ్రామంలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ, బీజేపీ కూటమి అభ్యర్థులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి శంకరమ్మ తరఫున ఆమె భర్త కోసిగి బసవరాజు, ఎంపీటీసీ బీజేపీ అభ్యర్థి పాతంటి నిత్యానంద కలిసి గ్రామంలోని ప్రజలను కలుసుకుంటూ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమానికి రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.

ఆయనతో పాటు చిన్నహరివానం వేణుగోపాల్ రెడ్డి, బసాపురం రామస్వామి, చాగి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన కూటమి నాయకులు స్థానిక ప్రజలను కలిసి ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డణాపురం టీడీపీ నాయకులు ఓంకారప్ప, మాజీ ఎంపీటీసీ అంజి, రాఘవేంద్ర, శేషన్న, శ్రీరాములు, మాజీ సర్పంచ్ మల్లికార్జునతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బేతంచర్ల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.

బేతంచెర్ల అక్టోబర్ 29 (నందిపత్రిక). బేతంచర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘనంగా టీడీపీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన రోడ్ షోలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, యువ నాయకులు కోట్ల చిత్రమ్మ,

కూటమి చైర్మన్ అభ్యర్థి లోకేష్ గౌడ్ , వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. బేతంచర్ల పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.బేతంచర్ల పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి చైర్మన్ అభ్యర్థి లోకేష్ గౌడ్ తో పాటు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

రైతులకు జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

పాలకొల్లు బ్యూరో చీఫ్ అక్టోబర్ 29 నంది పత్రిక అర్నబ్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న పంట పొలాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామం రహదారి వెంట ఉన్న వ్యవసాయ భూముల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో నీట మునిగిన వరి పంటను మంత్రి, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా వరి పంటకు జరిగిన నష్టాన్ని వారు ప్రత్యక్షంగా పరిశీలించి, పంట పరిస్థితిని రైతుల నుంచి తెలుసుకున్నారు. నీటిలో మునిగి దెబ్బతిన్న వరి కంకులను మంత్రి స్వయంగా చేతిలోకి తీసుకుని పరిశీలించారు. పంటలు దెబ్బతినడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

తుఫాను ప్రభావంతో వ్యవసాయ రంగానికి కలిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా పంటల ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

రహదారులపై విరిగిపడిన చెట్ల తొలగింపును పరిశీలించిన మంత్రి, కలెక్టర్

అనంతరం దిగమర్రు గ్రామం వద్ద రహదారిపై విరిగిపడిన చెట్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. రహదారిపై పడిన చెట్లను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేపడుతున్న చర్యలను స్వయంగా సమీక్షించారు. ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం, రహదారుల పరిస్థితి, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో నరసాపురం ఆర్డీఓ కె. దాసిరాజు, పాలకొల్లు తహసీల్దార్ దుర్గా కిషోర్, ఇతర సంబంధిత అధికారులు వెంట ఉన్నారు.

పక్షవాతానికి, విటమిన్ బీ6కి సంబంధం.. యువతకు అలర్ట్!

యువతలో పక్షవాతం కేసులు పెరగడానికి, వారి శరీరంలో విటమిన్ బీ6 స్థాయిలు తక్కువగా ఉండటానికి మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్) జరిపిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఇస్కీమిక్ స్ట్రోక్ (మెదడుకు రక్త సరఫరా చేసే నాళాల్లో అడ్డంకులు ఏర్పడటం) బారినపడిన యువతీయువకులలో ఈ విటమిన్ లోపం స్పష్టంగా కనిపించిందని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ పక్షవాత దినోత్సవం (అక్టోబర్ 29) సందర్భంగా ఈ అధ్యయన వివరాలను 'క్లినికా కిమికా ఆక్టా' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.ఈ పరిశోధనలో భాగంగా, ఇస్కీమిక్ స్ట్రోక్‌కు గురైన 171 మంది యువకులను, పూర్తి ఆరోగ్యంతో ఉన్న 249 మందిని నిమ్హాన్స్ పరిశోధకులు పోల్చి చూశారు. స్ట్రోక్ బాధితులలో విటమిన్ బీ6 సగటు స్థాయులు 40.9 ఎన్ఎం/ఎల్ ఉండగా, ఆరోగ్యంగా ఉన్నవారిలో ఇది 65.6 ఎన్ఎం/ఎల్‌గా నమోదైంది. అంతేకాకుండా, స్ట్రోక్ బాధితులలో 12.3% మంది తీవ్రమైన విటమిన్ బీ6 లోపంతో (30 ఎన్ఎం/ఎల్ కంటే తక్కువ) బాధపడుతుండగా, ఆరోగ్యవంతులలో ఈ సంఖ్య కేవలం 0.7% మాత్రమే ఉండటం గమనార్హం.శరీరంలో ప్రోటీన్ జీవక్రియకు విటమిన్ బీ6 చాలా అవసరం. ముఖ్యంగా, రక్తనాళాలను దెబ్బతీసే 'హోమోసిస్టీన్' అనే అమైనో ఆమ్లాన్ని నియంత్రించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ బీ6 లోపించినప్పుడు హోమోసిస్టీన్ స్థాయిలు పెరిగి రక్తనాళాలు దెబ్బతింటాయి, వాపు, రక్తం గడ్డకట్టడం వంటి సమస్యలకు దారితీయవచ్చని, ఇది పక్షవాతం ముప్పును పెంచుతుందని పరిశోధకులు విశ్లేషించారు. అయితే, విటమిన్ బీ6 తక్కువగా ఉండటమే పక్షవాతానికి ప్రత్యక్ష కారణమని కానీ, సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల స్ట్రోక్‌ను నివారించవచ్చని కానీ ఈ అధ్యయనం నిరూపించలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

అగ్రిస్టాక్ కమిటీ ద్వారా రైతులకు వేగవంతమైన సేవలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,

- అగ్రిస్టాక్ జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు,

- వ్యవసాయ, భూములు కొలతలు, పశు సంవర్ధక, ఉద్యాన, సహకార, నాబార్డ్, పౌర సరఫరాలు, తదితర శాఖల అధికారులతో సమావేశం

హన్మకొండ అక్టోబర్ 29
జిల్లాలో అగ్రిస్టాక్ కమిటీ ఏర్పాటు ద్వారా రైతులకు నాణ్యమైన, పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించేందుకు ఈ నూతన టెక్నాలజీ ఉపయోగపడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో అగ్రి స్టాక్ టెక్నాలజీ విధానంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కోసం వ్యవసాయ, భూములు కొలతలు, పశు సంవర్ధక, ఉద్యాన, సహకార, నాబార్డ్, పౌర సరఫరాలు, తదితర శాఖల అధికారులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్ గా, కన్వీనర్ గా జిల్లా వ్యవసాయ అధికారి, సభ్యులుగా వివిధ శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటయింది. ఈ సమావేశంలో నూతన టెక్నాలజీ అగ్రిస్టాక్ ద్వారా రైతులకు నాణ్యమైన, వేగవంతమైన ప్రభుత్వ సేవలు, పథకాలను అందించేందుకు నూతన టెక్నాలజీని తీసుకురావడానికి, ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలో మార్పులు తెచ్చేందుకు పలు సూచనలు చేశారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, బ్యాంకు సేవలు, మార్కెటింగ్ సదుపాయాలు, పంట కొనుగోలును ఒకేతాటిపైకి తీసుకువచ్చి రైతులకు వేగవంతమైన సేవలను అందించడం అగ్రి స్టాక్ టెక్నాలజీ ప్రధాన ఉద్దేశమని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి రైతులకు వేగవంతమైన సేవలను అందించేందుకు జిల్లాస్థాయి అగ్రి స్టాక్ కమిటీ పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, భూములు కొలతలు శాఖ ఏడీ నూర్ సింగ్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధా కిషన్, ఉద్యాన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి మోహన్, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, సీపీవో సత్యనారాయణ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం విష్ణుప్రియ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలు ముమ్మరం

10,000కు పైగా పడిపోయిన చెట్ల తొలగింపు

120 చెట్ల తొలగింపు బృందాలు, 19 పడవల ద్వారా సహాయక చర్యలు

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 29 నంది పత్రిక అర్నబ్ తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ తుపాను ప్రభావిత జిల్లాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను ముమ్మరం చేసింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కాకినాడ, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపట్టింది. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మొత్తం 120 చెట్ల తొలగింపు బృందాలు, 19 పడవల ద్వారా రక్షణ బృందాలను మోహరించింది. జిల్లాల్లోని బృందాలకు అదనంగా ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాలు, శ్రీకాకుళం, ఎన్టీఆర్ జిల్లాల నుంచి సిబ్బందిని రంగంలోకి దించింది. తుపాను అనంతరం రహదారులు, ప్రజా రవాణాకు అంతరాయం కలిగించిన చెట్లను తొలగించే పనులు చేపట్టింది. పునరుద్ధరణ చర్యల్లో భాగంగా ఇప్పటివరకు 10,000కు పైగా పడిపోయిన చెట్లను తొలగించారు. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రహదారులపై పడిపోయిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. మిగిలిన చెట్ల తొలగింపు, పునరుద్ధరణ పనులను కూడా పూర్తి చేసి ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. ఈ చర్యలను ఉత్తర ప్రాంత అదనపు డైరెక్టర్ జి. శ్రీనివాసులు పర్యవేక్షిస్తుండగా, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పి. వెంకట రమణ సమీక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు. రాష్ట్ర ఆర్టీజీఎస్‌తో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు. తుపాను సమయంలో అగ్నిమాపక సేవల సిబ్బంది అందించిన తక్షణ సహాయక చర్యలను ప్రజలు అభినందించారని శాఖ పేర్కొంది. మిగిలిన చెట్ల తొలగింపు, పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ప్రభావిత జిల్లాల్లో సాధారణ జనజీవనాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

బండ్ అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

- కలెక్టర్, బల్దియా స్పెషల్ ఆఫీసర్ చాహత్ బాజ్ పాయి,

హన్మకొండ అక్టోబర్ 29 జిల్లా వాసులకు ఆహ్లాద వాతావరణంఅందించేందుకు చేపట్టిన వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు మరింత వే గవంతంగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి ము న్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం వడ్డేపల్లి బండ్ పై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్ అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన రిటైనింగ్ వాల్, గ్రిల్స్, టైల్స్, వాష్ రూమ్, లైటింగ్, పెయింటింగ్, జిమ్, కాంపౌండ్ వాల్, తదితర పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. బండ్ కింద ఏర్పాటు చేసే ఫుడ్ జోన్స్ దగ్గర ఉండే సీటింగ్, వాల్ పెయింటింగ్, గ్రీనరి, పిల్లల ఆట స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన అంశాలపై అధికారులకు కలె క్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... బండ్ అభివృద్ధి పనులలో భాగంగా ఫుడ్ కోర్ట్ కు కలర్స్ వేయించాలని, వాటి కి సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా అందజేయాలన్నారు. బండ్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు గ్రీనరీని ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ దీపాలు, వాటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, ఇతర అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

భూపాలపల్లి అక్టోబర్ 29: గొల్ల బుద్దారం గ్రామంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ సాగర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో నిత్యావసర సరుకుల నిల్వలు, వాటి నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా వసతి గృహానికి హాజరయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ రాబోయే

పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యతనిస్తూ వసతి గృహ నిర్వహణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో వసతి గృహ సంక్షేమాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధకి పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ అక్టోబర్ 29 దీపావళి పండుగ సందర్భంగానవంబర్ 6, 2026న వరంగల్ లోని ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ కార్య క్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలె క్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో నరకాసుర వధ కార్య క్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అవ సరమైన ఏర్పాట్లు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళి కతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు చో టుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేసి, కార్యక్రమా న్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వ హించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, ఆర్అండ్ బీ ఈఈ రాజేందర్, డీఎంహెచ్వో రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మారుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మారుపల్ల గౌతమ్, పాల్గొన్నారు.

24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణే లక్ష్యం

అర్నబ్ తుపానుతో విద్యుత్ శాఖకు రూ.500 కోట్ల నష్టం

పశ్చిమగోదావరి జిల్లాలో 3,700 స్తంభాలు ధ్వంసం

రంగంలో 1,700 మంది సిబ్బంది.. తెలంగాణ నుంచి మరో 500 మంది

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

భీమవరం: బ్యూరో చీఫ్ అక్టోబర్ 29 నంది పత్రిక అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, 24 గంటల్లో సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, రహదారులు, పంట పొలాలను పరిశీలించారు. పాలకొల్లు, భీమవరం, నరసాపురం ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు. బాధిత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం భీమవరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు.

రూ.500 కోట్ల మేర నష్టం తుపాను కారణంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు ప్రాథమికంగా సుమారు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు మంత్రి తెలిపారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం నష్టం వివరాలు వెల్లడవుతాయన్నారు. ప్రస్తుతం 1,700 మంది సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌ల నుంచి అదనంగా మరో 500 మందిని రప్పిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ నుంచి కూడా 500 మంది విద్యుత్ సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో భాగస్వాములయ్యారని చెప్పారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన సిబ్బంది, నిధులు, సామగ్రి విషయంలో కొరత రానివ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం, తెగిపోయిన తీగలను సరిచేయడం, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

పశ్చిమగోదావరిలో భారీ నష్టం అర్నబ్ తుపాను ప్రభావం పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ వ్యవస్థపై తీవ్రంగా పడిందని మంత్రి తెలిపారు. జిల్లాలో సుమారు 3,700 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారని, దాదాపు 400 గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించారు. తుపాను తీరం దాటిన నరసాపురం, పరిసర గ్రామాల్లో నష్టం అధికంగా ఉందన్నారు. ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని, ఒక ప్రాంతంలో పనులు పూర్తయిన వెంటనే అక్కడి సిబ్బందిని మరో ప్రాంతానికి తరలించి పునరుద్ధరణ వేగం పెంచాలని సూచించారు. అవసరమైన చోట అదనపు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సామగ్రిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు విద్యుత్ అంతరాయంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాల్లో తాగునీరు అందించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

పంట నష్టంపై తక్షణమే అంచనాలు తుపానుతో దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే పంట నష్టం వివరాలను సేకరించి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, తుపాను బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రోడ్లపై పడిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సాధారణ పరిస్థితులు వచ్చే వరకు క్షేత్రస్థాయిలోనే.. తుపాను ప్రభావం తగ్గిందనే కారణంతో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రభావిత గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం, తాగునీరు అందించడం, రహదారులను పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల సిబ్బందితో పాటు తెలంగాణ నుంచి వచ్చిన అదనపు బృందాల సేవలను వినియోగించుకుంటూ పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. సమీక్షలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,

భూపాలపల్లి అక్టోబర్ 29
గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు అష్టతీర్థాల ఘాట్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆమె కాళేశ్వరంలో పర్యటించారు. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ప్రధాన ఆలయం, రామాలయం, జ్ఞానవాపి బావి, శుభానందిని అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. విజయ గణపతి ఆలయ నిర్మాణ ప్రాంతంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి ఘాట్‌ను సందర్శించి అష్టతీర్థాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, భూసేకరణ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోట్ జెట్టీ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ఆలయ పునర్నిర్మాణం, ఘాట్ల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, కాళేశ్వరంలో ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయి పరిశీలనలో పనుల పురోగతి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, మండపాల నిర్మాణ పనులు కూడా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. పనుల పురోగతికి కృషి చేస్తున్న ధార్మిక సలహాదారు, దేవాదాయ శాఖ కమిషనర్, కాంట్రాక్టర్లు, స్థపతులు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

అయితే ప్రస్తుత పురోగతితో సంతృప్తి చెంది పనుల్లో వేగం తగ్గించరాదని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటే ప్రధాన ఆలయ నిర్మాణ పనులను మార్చి నాటికి పూర్తి చేయడం అత్యంత కీలకమని అన్నారు. అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్దేశిత గడువును తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అష్టతీర్థాల ఘాట్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని శైలజా రామయ్యర్ సూచించారు. ఘాట్లకు సంబంధించిన ఫౌండేషన్ డ్రాయింగ్‌లను త్వరితగతిన అందించాలని, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలకు సంబంధించిన డిజైన్లను వెంటనే ఖరారు చేయాలని ఆదేశించారు. సివిల్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచడంతో పాటు కార్మికుల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

ఆలయ నిర్మాణ పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ స్థాయిలోనూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తాను ప్రతి నెలా క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలిస్తానని వెల్లడించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనులకు సంబంధించిన డిజైన్లు, ప్రణాళికలను త్వరగా ఖరారు చేయాలని సూచించారు. రహదారుల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పుష్కరాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఆలయ తలుపులు, ధ్వజస్తంభాలు, కలశాలకు బంగారు లేదా వెండి తాపడం చేయించేందుకు దాతలను గుర్తించి విరాళాలు సమీకరించాలని ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.195 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అష్టతీర్థాల ఘాట్లు, రహదారులు తదితర అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయించామని, వివిధ శాఖల సమన్వయంతో పనులను పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. ఘాట్ల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే 13 ఎకరాల భూసేకరణ పూర్తయిందని, మరో 18 ఎకరాల భూసేకరణ కోసం సంబంధిత గ్రామాల ప్రజలతో చర్చించి, నిబంధనల ప్రకారం పరిహారం అందించే చర్యలు చేపడతామని వివరించారు. అవసరమైన డ్రాయింగ్‌లు అందిన వెంటనే ఘాట్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, అన్ని శాఖల పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com